**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:166 | volume: 1, Issue:166 | మంగళవారం 13 జనవరి 2026 పేజీలు : 9 వెల : 3.00


## అహ్మదాబాద్ ఆకాశంలో రంగుల పండుగ..



**అహ్మదాబాద్:** అహ్మదాబాద్ నగరం మరోసారి రంగులు, ఉత్సాహంతో నిండిపోయింది. అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్ సందర్భంగా ఆకాశమంతా గాలిపటాలతో కళకళలాడింది. ఈ ప్రత్యేక వేడుకలో నరేంద్ర మోడీ పాల్గొని పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విదేశీ అతిథులకు భారత సంప్రదాయాలను పరిచయం చేసే వేదికగా ఈ ఉత్సవం నిలిచిందని ఆయన పేర్కొన్నారు.నిఈ సందర్భంగా ప్రధాని మోడీ, జర్మనీ ఛాన్సలర్ ను అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌కు తీసుకువచ్చారు. భారతదేశ సంస్కృతి, ప్రజల ఆతిథ్యం, పండుగల వైవిధ్యం ప్రపంచాన్ని ఆకట్టుకుంటాయని మోడీ తెలిపారు. అహ్మదాబాద్‌లోని పండుగ వాతావరణం అతిథులను విశేషంగా ఆకర్షించిందని చెప్పారు.నిప్రత్యేకంగా ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్ స్వయంగా గాలిపటం ఎగరేయడం అక్కడి ప్రజల్లో ఉత్సాహాన్ని నింపింది. సంప్రదాయ పండుగల్లో విదేశీ నేతల భాగస్వామ్యం దేశాల మధ్య సాంస్కృతిక అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఈ దృశ్యాలు అక్కడ ఉన్నవారిని విశేషంగా ఆకట్టుకున్నాయి.నిఅంతర్జాతీయ కైట్ ఫెస్టివల్ ద్వారా గుజరాత్ సంస్కృతి, భారతీయ సంప్రదాయాలు ప్రపంచ దేశాలకు చేరుతున్నాయని అధికారులు తెలిపారు. ప్రతి ఏడాది ఈ ఉత్సవం విదేశీ పర్యాటకులను ఆకర్షిస్తూ, భారత్ సాఫ్ట్ పవర్‌కు ప్రతీకగా నిలుస్తోందని విశ్లేషకులు పేర్కొన్నారు.

## నిస్సహాయుల సంక్షేమమే నిజమైన అభివృద్ధి



**హైదరాబాద్:** స్సహాయ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ పాలనకు నిజమైన కొలమానమని రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు. బాల భరోసా, ప్రణామ్ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, సమాజంలో చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.నిఈ సందర్భంగా రూ.43 కోట్ల వ్యయంతో సుమారు 7 వేల మంది దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలను పంపిణీ చేశారు. దివ్యాంగులు స్వావలంబనతో జీవించేందుకు ఈ ఉపకరణాలు దోహదపడతాయని మంత్రి పేర్కొన్నారు. వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని వెల్లడించారు.నివృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, వారికి అవసరమైన సంరక్షణ, విశ్రాంతి, ఆరోగ్య సేవలు అందించేందుకు డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కుటుంబ సభ్యులు పనుల్లో నిమగ్నమై ఉన్న సమయంలో వృద్ధులకు భద్రతతో కూడిన వాతావరణం కల్పించడమే ఈ కేంద్రాల లక్ష్యమన్నారు.నిఅలాగే 0 నుంచి 5 ఏండ్ల లోపు చిన్నారుల్లో ఎదుగుదల లోపాలను ముందుగానే గుర్తించేందుకు ప్రత్యేక స్క్రీనింగ్ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. చిన్న వయసులోనే లోపాలను గుర్తించి సరైన చికిత్స, పోషకాహారం అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్‌ను నిర్మించవచ్చని ఆయన పేర్కొన్నారు. బాలలు, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ఆపరేషనల్ మెచ్యూరిటీతోనే యుద్ధవిమానాల అసలైన శక్తి



**న్యూఢిల్లీ:** యుద్ధవిమానాలపై చర్చ జరుగుతున్నప్పుడు ఎక్కువగా ఇండక్షన్ తేదీలపైనే దృష్టి పెడుతున్నామని, కానీ అసలు కీలకమైన అంశం ఆపరేషనల్ మెచ్యూరిటీ అని రక్షణ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ఒక విమానం వాయుసేనలో చేరిన వెంటనే అది అన్ని పరిస్థితుల్లో పూర్తి యుద్ధ సామర్థ్యంతో పనిచేస్తుందనుకోవడం అపోహనపుణులు అభిప్రాయపడుతున్నారు.నిస్వదేశీంగా అభివృద్ధి చేసిన తేజస్ యుద్ధవిమానాన్ని ఉదాహరణగా తీసుకుంటే, ఇది 2016లో వాయుసేనలో చేరినప్పటికీ పూర్తి స్థాయి ఆపరేషనల్ మెచ్యూరిటీకి చేరడానికి ఎనిమిది నుంచి పన్నెండు సంవత్సరాల వరకు సమయం పడుతుందని నిపుణులు చెబుతున్నారు. యుద్ధవిమానాల విషయంలో అసలు ప్రమాణం ఎప్పుడు కొనుగోలు చేశామన్నది కాదని, ఎప్పుడు అవి పూర్తి స్థాయిలో యుద్ధానికి సిద్ధమయ్యాయన్నదే ముఖ్యమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## పోలవరం నల్లమల సాగర్ కేసు విచారణలో పాల్గొన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**న్యూఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరం నల్లమల సాగర్ సాగునీటి ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన అభ్యంతరాలపై సుప్రీంకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ కేసు విచారణకు రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వయంగా హాజరై, ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ముందు విచారణను పర్యవేక్షించారు.నితెలంగాణ ప్రభుత్వ తరఫున సీనియర్ సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. తెలంగాణ అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డితో పాటు, సెంట్రల్ వాటర్ కమిషన్ మాజీ చైర్మన్ వోహ్రా, న్యాయవాదులు సాత్విక్, సుమంత్, ప్రియాన్ష్ కూడా ఈ విచారణలో పాల్గొన్నారు.నిఈ సందర్భంగా పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు కలిగే నష్టాలు, అంతర్రాష్ట్ర నదీ జలాలపై రాష్ట్ర హక్కుల అంశాలను తెలంగాణ ప్రభుత్వం న్యాయస్థానం దృష్టికి తీసుకువచ్చింది. రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం చట్టపరంగా బలమైన వాదనలు వినిపిస్తోందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.నిఈ కేసు విచారణ సమయంలో నీటి పారుదల శాఖకు చెందిన అంతర్రాష్ట్ర విభాగ ఇంజినీర్లు కూడా సుప్రీంకోర్టులో హాజరయ్యారు. రాష్ట్ర నీటి హక్కుల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం రాజీ పడబోదని, అవసరమైతే న్యాయపోరాటాన్ని కొనసాగిస్తామని అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## మహబూబ్‌నగర్ నారాయణపేటలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



**మహబూబ్‌నగర్:** మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలియజేస్తూ, పార్టీని బలోపేతం చేసే దిశగా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.నిఈ సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, తాను మున్సిపల్ మంత్రిగా పనిచేసిన కాలాన్ని గుర్తు చేశారు. 2014కు ముందు మహబూబ్‌నగర్ పట్టణం ఎలా ఉండేదో, ఈ రోజు ఎలా మారిందో అందరికీ తెలుసన్నారు. మహబూబ్‌నగర్‌తో పాటు నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల్ వంటి పట్టణాలు కూడా గత పదేళ్లలో గణనీయంగా అభివృద్ధి చెందినట్లు తెలిపారు. ఇది సాధ్యమైంది అంటే కేసీఆర్ నాయకత్వమే ప్రధాన కారణమని స్పష్టం చేశారు.నిపట్టణ ప్రగతి, పల్లె ప్రగతి కార్యక్రమాల ద్వారా పల్లె పట్టణం అన్న తేడా లేకుండా సమగ్ర అభివృద్ధి చేశామని కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కొద్ది తేడాతో ఓడిపోయినప్పటికీ, బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధిని ప్రజలు మర్చిపోలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లైనా, కొత్తగా ఒక్క అభివృద్ధి పనికీ శ్రీకారం చుట్టలేదని విమర్శించారు.నిపల్లెల్లో గతంలో ట్రాక్టర్లు, నీటి ట్యాంకర్లు, ఇంటింటి నల్లా కనెక్షన్లు, స్ట్రీట్‌లైట్లు, డంపింగ్ యార్డులు, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసి గ్రామాలకు కొత్త రూపు ఇచ్చామని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం ట్యాంకర్లలో నీళ్లు లేవని, ట్రాక్టర్లకు డీజిల్ లేదని, వీధి దీపాలు వెలగడం లేదని కాంగ్రెస్ పాలనపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.నిఈ ఆత్మీయ సమ్మేళనం ద్వారా బీఆర్ఎస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని, ప్రజల మధ్యకు వెళ్లి వాస్తవాలను వివరించాలని కేటీఆర్ నాయకులకు సూచించారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేస్తే మళ్లీ ప్రజల మద్దతుతో అధికారంలోకి రావడం ఖాయమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## కదిలే లక్ష్యాన్ని ఛేదించిన స్వదేశీ యాంటీ ట్యాంక్ క్షిపణి



**అహిల్యా నగర్:** భారత రక్షణ పరిశోధన రంగం మరో గొప్ప విజయాన్ని నమోదు చేసింది. మూడో తరం ‘ఫైర్ అండ్ ఫర్‌గెట్’ విధానంతో పనిచేసే మాన్ పోర్టబుల్ యాంటీ□ట్యాంక్ గైడెడ్ క్షిపణిని కదిలే లక్ష్యంపై టాప్ అటాక్ సామర్థ్యంతో విజయవంతంగా ప్రయోగించారు. ఈ పరీక్ష మహారాష్ట్రలోని అహిల్యా నగర్ పరిధిలో ఉన్న క్షిపణి పరీక్షా పరిధుల్లో నిర్వహించారు.నిఈ క్షిపణిని రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థకు చెందిన హైదరాబాద్‌లోని రక్షణ పరిశోధన అభివృద్ధి ప్రయోగశాల రూపొందించింది. కదిలే ట్యాంక్ లక్ష్యాన్ని పైభాగం నుంచి గుర్తించి ఖచ్చితంగా ఛేదించడం ద్వారా వ్యవస్థ సామర్థ్యం పూర్తిగా నిరూపితమైంది.నిస్వదేశీ సాంకేతికతలతో అభివృద్ధి చేసిన ఈ క్షిపణిలో చిత్రీకరణ ఆధారిత ఇన్‌ఫ్రారెడ్ లక్ష్య గుర్తింపు వ్యవస్థ, పూర్తిగా విద్యుత్ ఆధారిత నియంత్రణ వ్యవస్థ, ఆధునిక అగ్ని నియంత్రణ వ్యవస్థ, ద్వితీయ దాడి శక్తి కలిగిన వార్‌హెడ్, శక్తివంతమైన ప్రేరణ వ్యవస్థ, అత్యుత్తమ లక్ష్య దర్శన వ్యవస్థలు ఉన్నాయి. ఇవన్నీ కలసి క్షిపణి ఖచ్చితత్వాన్ని మరింత పెంచాయి.నిఈ విజయవంతమైన పరీక్షతో భారత సైన్యానికి ఆధునిక యాంటీ□ట్యాంక్ సామర్థ్యం మరింత బలోపేతమైంది. విదేశీ ఆయుధాలపై ఆధారాన్ని తగ్గిస్తూ, స్వదేశీ రక్షణ ఉత్పత్తుల అభివృద్ధిలో భారత్ మరో కీలక ముందడుగు వేసిందని రక్షణ వర్గాలు పేర్కొన్నాయి. ఈ క్షిపణి ఉత్పత్తి దశకు చేరితే, దేశ రక్షణ సిద్ధతలో ఇది కీలక పాత్ర పోషించనుంది.

# స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**నిజామాబాద్ జిల్లా సిరికొండని( మన వార్త) జనవరి 12** సిరికొండ మండలం చీమనపల్లి గ్రామంలో ని స్వామి వివేకానంద జయంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కల్లెం నర్సయ్య, ఉప సర్పంచ్ ఏనుగు రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచు లు, అన్ని పార్టీల గ్రామ శాఖ అధ్యక్షులు, అన్ని కులాల పెద్దమనుషులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకోవాలి....

**-డి.ఎస్.పి నరేందర్ గౌడ్....**

**చిన్న శంకరం పేట జనవరి 12 ( మన వార్త ప్రతినిధి )** యువత స్వామి వివేకానంద ఆచరణ స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి




చేయాలని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ అన్నారు, చిన్న శంకరంపేట మండలం చందంపేట గ్రామంలో స్థానిక సర్పంచ్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం గత ఏడు సంవత్సరాలుగా ఉపయోగం లేని గ్రంథాలయాన్ని స్థానిక సర్పంచ్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉపయోగం లోకి తీసుకురావడంతో ఆ గ్రంథాలయాన్ని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ ప్రారంభించారు అదేవిధంగా గ్రామంలో సీసీ కెమెరాలు ప్రారంభించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు, ఈ సమావేశంలో విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి, అనంతరం డిఎస్పి నరేందర్ గౌడ్ చేతుల మీదుగా వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు, కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులను శాలువా తో పాటు భగవద్గీతలను అందజేసి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి ఎస్సై నారాయణ గౌడ్ స్థానిక సర్పంచ్ ప్రవీణ్ కుమార్ తో పాటు డిఎస్పి నరేందర్ గౌడ్ లు మాట్లాడుతూ యువత అనుకుంటే సాధ్యం కానిది ఏది లేదని యువత చెడు మార్గానికి పోకుండా సక్రమమైన మార్గంలో నడుస్తూ గ్రామాల అభివృద్ధికి యువత నడుం బిగించాలని వారు కోరారు, స్వామి వివేకానంద ఆశయ సాధన కోసం ఆయనను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని తెలిపారు యువత స్వామి వివేకానంద ఆశలను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు, వివేకానందుడి సూక్తులు నేటి యువతకు ఎంతో మార్గదర్శకమని వాటిని నిత్యజీవితంలో ఆచరించాలని వారు కోరారు, గ్రామంలో యువత సహకరిస్తే గ్రామాన్ని సుందరవందనంగా తీర్చిదిద్దుతానని గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని అందరం కలిసికట్టుగా పనిచేస్తేనే గ్రామాన్ని అని రంగాల్లో అభివృద్ధి చేసుకోగలమని సర్పంచ్ ప్రవీణ్ కుమార్ సూచించారు, ఈ కార్యక్రమంలో డిఎస్పి నరేందర్ గౌడ్ స్థానిక సర్పంచ్ ప్రవీణ్ కుమార్ సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి ఎస్సై నారాయణ గౌడ్ పంచాయతీ కార్యదర్శి పద్మ ఉప సర్పంచ్ నర్సింలు నాయకులు ప్రకాష్, రమేష్, సుధాకర్, బలరాం, వీరేశం, యాదగిరి, రామకృష్ణ, పుట్ట శ్రీనివాస్, దత్తు, సాయిబాబా,

## పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత పీజేఆర్

**-వెంకటాపురంలో ఘనంగా పీజేఆర్ 78వ జయంతి వేడుకలు...**

**-వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ కంటెస్టెంట్ సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహణ...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా,జనవరి 12 మన వార్త:** పేదల నాయకుడిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా,




మాజీ మంత్రిగా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన పి. జనార్ధన్ రెడ్డి (పీజేఆర్) 78వ జయంతి వేడుకలు అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని కొత్తబస్తీ వెంకటాపురం ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు.నిఈ కార్యక్రమాన్ని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ కంటెస్టెంట్ సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా, స్థానికంగా ఏర్పాటు చేసిన పీజేఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.నిఈ సందర్భంగా నాయకులు పీజేఆర్ జీవితం, ఆయన చేసిన ప్రజాసేవలను స్మరించుకుంటూ మాట్లాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల అండగా నిలిచిన గొప్ప నాయకుడు పీజేఆర్ అని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాజకీయ జీవితాన్ని అంకితం చేసిన అరుదైన నేతగా ఆయనను గుర్తు చేశారు.పి. జనార్ధన్ రెడ్డి 1948 జనవరి 12న హైదరాబాద్‌లోని దోమలగూడ ప్రాంతంలో జన్మించారు. తండ్రి పాపి రెడ్డి, తల్లి శివమ్మ. పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా పూర్తి చేసిన ఆయన, ప్రారంభంలో ఏపీ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ కార్పొరేషన్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేశారు. అయితే ప్రజాసేవపై ఉన్న మక్కువతో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు.నితెలంగాణ ప్రాంత ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన పీజేఆర్, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. సామాన్య ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా పేదల గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు. మంత్రి పదవిలో ఉన్నా అధికార ఆర్భాటాలకు దూరంగా ఉంటూ ప్రజల సంక్షేమానికే అధిక ప్రాధాన్యం ఇచ్చిన నేతగా గుర్తింపు పొందారు.నిపీజేఆర్ ఫ్లైఓవర్ □ చిరస్మరణీయ గుర్తునిపీజేఆర్ సేవలకు గుర్తింపుగా హైదరాబాద్ నగరంలో నిర్మించిన పీజేఆర్ ఫ్లైఓవర్ ఆయన పేరును చిరస్థాయిగా నిలిపింది. నేటికీ హైదరాబాద్ వాసులు రోజూ ఆయన సేవలను స్మరించుకునేలా ఈ ఫ్లైఓవర్ నిలిచిఉంది.నినాయకుల నివాళులునిజయంతి కార్యక్రమంలో పాల్గొన్న నేతలు మాట్లాడుతూ,ని"పీజేఆర్ అంటే కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు..ఆయన ఒక ఉద్యమం. పేదల కోసం ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరచిపోలేము. నేటి యువత పీజేఆర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి" అని పేర్కొన్నారు.నిపాల్గొన్న ప్రముఖులునిఈ కార్యక్రమంలోనికార్పొరేటర్ జితేందర్ నాథ్, తోట లక్ష్మీకాంతరెడ్డి, బొబ్బిలి సురేందర్ రెడ్డి, కేబుల్ శంకర్, సీఎల్ యాదగిరి, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై పీజేఆర్‌కు ఘన నివాళులు అర్పించారు.నిపీజేఆర్ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకోవడం ద్వారా ప్రజాసేవ పట్ల తమ బాధ్యతను మరోసారి గుర్తు చేసుకున్నామని నాయకులు తెలిపారు. పీజేఆర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని [illegible] స్పష్టం చేశారు.

## కామారం తండా లో స్వచ్ఛభారత్ నిర్వహించిన పంచాయతీ పాలకవర్గ సభ్యులు...



**చిన్న శంకరంపేట జనవరి 12 ( మన వార్త ప్రతినిధి )** కామారం తండా సర్పంచ్ హలావత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సర్పంచ్ మాట్లాడుతూ మన చుట్టూ పరిసరాలు శుభ్రంగా ఉంటేనే మన తండా పరిశుభ్రంగా ఉంటుందని తాండ ప్రజలందరూ పరిశుభ్రతను పాటించి స్వచ్ఛ కామారం తండాలో భాగం కావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుగులోత్ విజయ, పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత, వార్డు సభ్యులు వినోద్, మోహన్, సుభాష్ నాయక్, శాంతి, సుశీల తాండ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సకాలి బస్తీలో సమస్యలపై కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పర్యటన



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 12 మన వార్త:** అల్వాల్ సర్కిల్ పరిధిలోని సకాలి బస్తీని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వర్క్ ఇన్‌స్పెక్టర్ చందు, శరణగిరి, అరుణ్, లింగారెడ్డి, ప్రేమ్, సాజిద్ తదితరులతో కలిసి కాలనీలో నెలకొన్న పలు సమస్యలను పరిశీలించారు.నిప్రధానంగా క్యాచ్‌పిట్ల డిసిల్టింగ్ (మట్టికట్టలు తొలగింపు), కాలనీలో అవసరమైన వీధి దీపాల ఏర్పాటు, అలాగే ఓపెన్ పార్క్ స్థలాన్ని శుభ్రం చేయాల్సిన అవసరంపై స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.నిఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సకాలి బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. డ్రైనేజ్ వ్యవస్థ సక్రమంగా పనిచేసేలా క్యాచ్‌పిట్ల శుభ్రత చేపట్టడంతో పాటు, అవసరమైన చోట్ల వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే ఓపెన్ పార్క్ ప్రాంతాన్ని శుభ్రపరచి ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేస్తామని చెప్పారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, కాలనీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని కార్పొరేటర్ స్పష్టం చేశారు. కార్పొరేటర్ పర్యటనతో స్థానికులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, సమస్యలు త్వరలోనే పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి టిడిపి సిద్ధం

**-మధిర మున్సిపాలిటీ అభివృద్ధికి తెలుగుదేశంపార్టీ సారథ్యం వహిస్తుంది...**

**-డాక్టర్ వాసిరెడ్డి రామనాథం...**

**మధిర, జనవరి12( మన వార్త):** మధిర మున్సిపాలిటీకి త్వరలో జరగనున్న ఎన్నికల్లో వార్డుల్లో పోటీచేయటానికి టిడిపి సిద్ధంగా




వుందని, ఖమ్మం పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తెలిపారు. ఈరోజు స్థానిక టిడిపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన జరిగిన అన్ని వార్డుల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా రాష్ట్ర, నాయకుల టిడిపి సన్నాహక సమావేశంలో డాక్టర్ రామనాథం మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికల్లో టిడిపి పోటీ చేస్తుందని, నాయకులు, కార్యకర్తలు సిద్ధంగావుండాలని, టిడిపి పట్ల ప్రజల్లో సానుకూలత బాగా పెరిగిందని, టిడిపి సారథ్యంలో మధిర మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారని ఎన్నికలు అయ్యేంతవరకు ప్రజల్లో వుండి ఐక్యంగా పనిచేసి, టీడీపీ అభ్యర్థులకు మద్దతు ఇచ్చేపార్టీలనుండి మద్దుతు తీసుకొని మధిర మునిసిపాలిటీ కైవసం చేసుకునే దిశగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు, ఐటిడిపి మాజీ కార్యదర్శి వేమూరి సునీల్, తెలుగు యువత రాష్ట్ర నాయకులు యలమంచిలి శివ, మధిర రూరల్ టిడిపి అధ్యక్షుడు మార్నీడి పుల్లారావు, మహిళా నాయకురాలు మేడేపల్లి రాణి, మాజీ కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, పట్టణ ఉపాధ్యక్షుడు మేడా వెంకటేశ్వరరావు, కార్యదర్శి చట్టు వెంకటేశ్వర్లు, మాజీ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, టిడిపి నాయకులు గద్దల ప్రకాశరావు, పాశం రామనాథం, చటారి ముసిలి, వాసిరెడ్డి ఉపేంద్ర, చిరపంజి ఆశీర్వాదం, వేల్పుల కొండ, రావూరి రంగయ్య, మేదరమెట్ల నవీన్, తుళ్లూరి శ్రీనివాసరావు, అనిల్, కొర్లగంటి మాధవరావు, నాగులంచ శ్రీను, యడవల్లి శ్రీధర్, పోతినేని సాయి, పోతినేని కోటేశ్వరరావు, జమ్ముల కోటేశ్వరరావు, మైనీడి జగన్మోహన్ రావు, గడ్డం రమేష్, మాచర్ల శ్రీనివాసరావు, చెన్నం స్వామి, వీరవల్లి కోటేశ్వరరావు, ములకలపల్లి వినయ్, గడ్డం మల్లికార్జునరావు, తిరుపతి కృష్ణమూర్తి, కేశవపట్నం రామయ్య, పుట్టా భాస్కర్ రావు, బోణాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# గృహజ్యోతి బాండ్లను అందజేసిన విద్యుత్ శాఖ అధికారులు...



**చిన్న శంకరంపేట జనవరి 12 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండలం జంగా రాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టంగా చేపట్టినటువంటి గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత కరెంటును అందిస్తున్న నేపథ్యంలో లబ్ధిదారులకు గృహజ్యోతి బాండ్లను స్థానిక సర్పంచ్ గోపాల్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు ఈ సందర్భంగా విద్యుత్ శాఖ జిల్లా అధికారి నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి పథకం కింద ఉచితంగా 200 యూనిట్ల కరెంటు పొందుతున్న లబ్ధిదారులకు చేరుతుందా లేదా అనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచితకాలను సంబంధించిన బాండ్లను అందజేస్తుందన్నారు ఎవరైనా జీరో బిల్లు రాకపోతే ఎంపీడీవో కార్యాలయంలో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు, విద్యుత్కు సంబంధించిన సమస్యలు ఏవైనా వస్తే సంబంధిత విద్యుత్ అధికారులను సంప్రదించాలని తెలిపారు, సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత విద్యుత్ శాఖ జిల్లా అధికారి గ్రామానికి వచ్చి సమస్యల పరిష్కారంలో ముందుంటామని సూచించడంతో ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎస్ సి నారాయణ నాయక్, ఎడి మోహనబాబు, ఏ ఈ దినాకర్, సర్పంచ్ ఆవుల గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డం నెల్లూరు సొసైటీ డైరెక్టర్ దుర్గం శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ మహేష్, పాలకవర్గ సభ్యులు మంజుల, సబిత,ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు స్వామి, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు శంకర్, తదితరులు పాల్గొన్నారు

## ఆధ్యాత్మిక శక్తిని ప్రపంచానికి చాటి చెప్పింది స్వామి వివేకానందానే



**-మందడపు సుబ్బారావు....**

**మధిర, జనవరి 12( మన వార్త):** యువతకు మార్గదర్శకుడైన స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని మధిరలో బిజెపి పట్టణ అధ్యక్షులు శివరాజ్ సుమంత్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ముందుగా నేతలు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు మాట్లాడుతూ,స్వామి వివేకానంద భారతదేశ ఆధ్యాత్మిక శక్తిని ప్రపంచానికి చాటిచెప్పిన మహా తత్వవేత్త అని కొనియాడారు.యువతలో ఆత్మవిశ్వాసం,దేశభక్తి, క్రమశిక్షణను నూరిపోసిన వ్యక్తిగా స్వామి వివేకానంద ఆదర్శాలు నేటికీ ప్రాసంగికమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శులు రామిశెట్టి నాగేశ్వరరావు,కుంచం కృష్ణారావు, బిజెపి జిల్లా నాయకులు చిలువేరు సాంబశివరావు,బీ.వెంకట్ మాదుగుల కృష్ణ, బియ్యవరపు రామకృష్ణ, పగడాల నాగేంద్రబాబు, దోర్నాల రావింద్ర,బొడ్డు మాధవ సాయి, ఎండి గౌసుద్దీన్, కాజామియా తదితరులు పాల్గొన్నారు.

# కామారం తండా అంగన్వాడి లో అక్షరభ్యాసం



**చిన్న శంకరం పేట జనవరి 12ని ( మన వార్త ప్రతినిధి )** కామారం తండా అంగన్వాడి స్కూల్లో అంగన్వాడి పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా కామారం తండా సర్పంచ్ హలావత్ మోహన్ నాయక్ పాల్గొన్నారు సర్పంచ్ మోహన్ నాయక్ మాట్లాడుతు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు మరియు పిల్లలకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత ఉపసర్పంచ్ విజయ అంగన్వాడి టీచర్లు బానోత్ శాంతి, రమణి, గూగులోతు శాంతి, ఆశ వర్కర్ శోభ, మరియు వార్డ్ మెంబర్లు మోహన్, సుభాష్, శాంతి, వినోద్, సుశీల, తదితరులు పాల్గొన్నారు

## భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో మన వార్త దినపత్రిక 2026 వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ



**భద్రాచలం, జనవరి 12:( మన వార్త ప్రతినిధి).** శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థాన కార్యాలయములో మన వార్త దినపత్రిక 2026 నూతన వార్షిక క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈఓ) కె. దామోదర్ రావు, వేద పండితులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. భద్రాచలం దక్షిణ అయోధ్యగా, రామభక్తుల సంప్రదాయాలకు మార్గదర్శకంగా, భక్తులకు సౌకర్యలను సమయానుకూలంగా దేవస్థానం కల్పిస్తున్నదని, శ్రీస్వామివారికి జరిగే మహోత్సవాలు, మాసోత్సవాలను మీడియా ద్వారా అందిస్తున్నారని, సుదూర ప్రాంత భక్తులకు ఉత్సవాలు, పూజా వివరాలు సులభంగా అందిస్తుందని తెలియజేసారు.

## మన వార్త దినపత్రిక క్యాలెండర్‌ను ఆష్కరించిన భద్రాచలం ఇన్స్పెక్టర్ ఎమ్.నాగరాజు




**భద్రాచలం, జనవరి 12: (మన వార్త ప్రతినిధి ).** మన వార్త వార్షిక క్యాలెండర్‌ను భద్రాచలం ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎమ్.నాగరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భద్రాచలంలో శాంతి భద్రతలను కాపాడటానికి నిరంతరం కృషి జరుగుతున్నట్లు తెలిపారు. ఇన్స్పెక్టర్ మాటల్లో "భద్రాచలం ప్రాంతంలో శాంతి, భద్రతలను నిర్వహించడానికి పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తున్నదని, మీడియా నాల్గవ స్తంభంగా ప్రజలకు సమయానుకూల సమాచారాన్ని అందించాలి" అని పేర్కొన్నారు. భద్రాచలం పోలీస్ ఇన్స్పెక్టర్ ఈ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తూ, మీడియా పోలీస్ వారికి సమన్వయ సహకారం అందిస్తూ ఈ ప్రాంతంలో శాంతిని నెలకొల్పాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది, మన వార్త జిల్లా క్రైమ్ రిపోర్టర్ టి.ఎస్.ఎస్. సుబ్రహ్మణ్యం ,దుమ్మగూడెం మండలం రిపోర్టర్ కె గోపి పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో సిపిఐ దశాబ్ది సందేశం వెల్లువెత్తింది

**-భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయండి...**
**-సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఊట్కూరి రాములు...**

**ఎల్కతుర్తి జనవరి 12 మన వార్త ప్రతినిధి** ఖమ్మంలో జరగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఊట్కూరి రాములు పిలుపునిచ్చారు.నిభారతదేశంలో సీపీఐ పార్టీ 1925 డిసెంబరు 26న కాన్పూర్‌లో ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో సోమవారం బస్టాండ్ కూడలి అంబేద్కర్ చౌరస్తా వద్ద గోడపోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.నిఈ సందర్భంగా ఊట్కూరి రాములు మాట్లాడుతూ, ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు, ఉద్యమాలు చేసిన ఘన చరిత్ర సీపీఐ పార్టీకే దక్కుతుందని అన్నారు. కార్మిక, విద్యార్థి, యువజన, రైతు, మహిళా తదితర ప్రజా సంఘాలను నిర్మించి, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిరంకుశ నైజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో సీపీఐ కీలక పాత్ర పోషించిందన్నారు.నిఆ పోరాటంలో సుమారు నాలుగున్నర వేల మంది అమరులు త్యాగాలు చేసి, మూడు వేల గ్రామాల విముక్తికి, 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచేందుకు దోహదపడ్డారని తెలిపారు. ఆ సాహసోపేత పోరాటాలే తరువాత అనేక ఉద్యమాలకు ప్రేరణగా నిలిచాయని అన్నారు.నిభూమి పోరాటాల ద్వారా ఇండ్లు లేని పేదలకు ఇంటి స్థలాలు కేటాయించిన ఘనత కూడా సీపీఐకే దక్కుతుందన్నారు. నేటి రోజుల్లో ప్రజలకు ఏ సమస్య ఎదురైనా పెట్రోలు, డీజిల్, గ్యాస్, నిత్యావసర ధరల పెరుగుదలపై పోరాటాలు సీపీఐ ద్వారానే జరుగుతున్నాయని ప్రజలు భావిస్తున్నారన్నారు.నిఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్, జిల్లా సమితి సభ్యులు మర్రి శ్రీనివాస్, మండల కార్యవర్గ సభ్యులు తండ మొండయ్య, నిమ్మల మనోహర్, సుర మొగిలి, అశోక్ రావు, మోహన్ రెడ్డి, ఎంజాల పోశయ్య, ఎం. మల్లయ్య తదితరులు పాల్గొన్నారు





## ఓటర్ల తుది జాబితా విడుదల చేసిన అధికారులు



**జహీరాబాద్, జనవరి 12 (మన వార్త):** త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల ఓటర్ల తుది జాబితాను జహీరాబాద్ తహశీల్దారు దశరథ్ తో కలిసి స్థానిక పురపాలక సంఘం కమిషనర్ సత్య ప్రణవ్ విడుదల చేశారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం 37 వార్డులకు జరగనున్న సాధారణ ఎన్నికల కు సంబంధించిన ఎలక్ట్రోల్ రోల్స్ ప్రతులను విడుదల చేసిన వారిలో పురపాలక సంఘం మేనేజర్ మహేష్ లాల్, అసిస్టెంట్ ఇంజనీర్ వెంకట్, జూనియర్ అసిస్టెంట్ సతీష్ రాథోడ్, సిబ్బంది అశ్వాక్, రఘు తదితరులు పాల్గొన్నారు. ప్రజలు తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకుని ప్రజాస్వామ్య పాలనలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా తహసీల్దార్, కమిషనర్ లు ప్రజలకు పిలుపు నిచ్చారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు....



**చిన్న శంకరంపేట జనవరి 12 ( మన వార్త (ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రాజిరెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు ఆదర్శప్రాయుడని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు , సనాతన ధర్మం కోసం దేశ నలుమూలల ప్రచారం చేసి సనాతన ధర్మం పై తన సందేశాన్ని అందించారని యువత చెడు మార్గాన్ని వీడి సక్రమమైన మార్గంలో నడుస్తూ దేశ అభివృద్ధికి తోడ్పాటున అందించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజిరెడ్డి తో పాటు గోపాల్, శ్రీనివాస్, ఎడ్ల కిష్టయ్య, ఆకుల శ్రీనివాస్, మేడి వెంకటేశం, ఏమ దుర్గపతి, ఎల్లబోయిన బాబు, ఎర్రి కుమార్, సందీప్, తదితరులు పాల్గొన్నారు

## భారత గొప్పతనం విదేశాల్లో చాటిన వివేకానందుడు ఆదర్శప్రాయుడు: కొండలరావు



**భద్రాద్రి కొత్తగూడెం, చర్ల, జనవరి 12: ( మన వార్త ప్రతినిధి ).** భారతదేశ ఔన్నత్యాన్ని దశదిశల్లో చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానందుడు ప్రతి భారతీయునికి ఆదర్శప్రాయుడని గౌతమీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆకుల కొండలరావు తెలిపారు. సోమవారం వివేకానంద జయంతి సందర్భంగా వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీమ్ విద్యార్థి నిలయంలో వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేశారు. ముందుగా వనవాసీ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ, గొప్ప తత్వవేత్తలు, ఆధ్యాత్మిక నాయకులలో ఒకరైన వివేకానందుని స్మరించుకోవడం ఆనందదాయకమని, రామకృష్ణ పరమహంస శిష్యుడైన ఆయన వేదాంత, యోగ, తత్వ శాస్త్రాలతో సమాజంపై అత్యంత ప్రభావం చూపిన ప్రత్యేక ఆధ్యాత్మిక నాయకుడని పేర్కొన్నారు. దేశాన్ని జాగృతం చేయడమే కాకుండా, అమెరికా, ఇంగ్లాండ్‌లో యోగ, వేద శాస్త్రాలను తన ఉపన్యాసాలు, వాదనల ద్వారా పరిచయం చేసి భారత గొప్పతనాన్ని విదేశాల్లో చాటిన మహనీయుడని పేర్కొన్నారు. ఆయన వాగ్ధాటికి మంత్రముగ్ధులైన అమెరికన్ ప్రజానీకం బ్రహ్మరథం పట్టినట్టు గుర్తు చేశారు. పాశ్చాత్య దేశాల్లోకి అడుగుపెట్టిన మొట్టమొదటి హిందూ సన్యాసి అయిన వివేకానందుని ప్రసంగాలు భారతదేశంతో పాటు ఇతర దేశాలను కూడా ఉత్తేజపరిచాయని చెప్పారు. రామకృష్ణ మఠాన్ని స్థాపించి యువతకు దిశానిర్దేశం చేశారని, 39 సంవత్సరాల వయసులోనే పరమపదించడం బాధాకరమని తెలిపారు. ఆయన జన్మదినం సందర్భంగా ప్రతి ఏటా జనవరి 12న జాతీయ యువజన దినోత్సవం జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు. ఈ సందర్భంగా గురుదేవ్ విద్యాలయంలో ఎనిమిదవ తరగతి చదువుతున్న ఆకుల లిఖిత వివేకానందునిపై చేసిన అనర్గళ ప్రసంగం ఆకట్టుకుంది. వనవాసీ విద్యార్థి రవ్వా లక్ష్మణ్ వేసిన వివేకానందుని వేషధారణ కూడా ఆదరణ పొందింది.కార్యక్రమంలో వనవాసీ కళ్యాణ పరిషత్ జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు, నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాధికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, సాగర్, భాణు, మీసాల శ్రీనివాస్, పెద్దాడ సాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్పంచ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు...



**చిన్న శంకరంపేట జనవరి 12 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరం పేట మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం స్థానిక సర్పంచి చంద్రశేఖర్, బిజెపి మండల అధ్యక్షులు వార్డు సభ్యులు రాజులు మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు ఆదర్శప్రాయుడని యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని భారత దేశ సనాతన ధర్మాన్ని దేశ నలుమూలల తన ప్రసంగం ద్వారా ప్రచారం చేసి భారతీయుల ఔన్నత్యాన్ని చాటి చెప్పిన మహా గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని వారు కొనియాడారు, స్వామి వివేకానంద జయంతిని కేంద్ర ప్రభుత్వం యువజన దినోత్సవం గా ప్రకటించడం చాలా అభినందనీయమని వారన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ తో పాటు ఉపసర్పంచ్ భానుప్రసాద్ వార్డు సభ్యులు రాజు, గోపాల్, ఎల్లం, కిష్టయ్య, నిద్రబోయిన స్వామి, బలరాం రెడ్డి, నర్సింలు, ఉపేందర్, వెంకన్న, ధర్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ప్రజాసేవలో మరో ముందడుగు వేసిన



**యువజన నాయకులు శానగొండ శరత్ కుమార్...**

**బెజ్జంకి, జనవరి 12( మన వార్త ప్రతినిధి )** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని చిలాపూర్ గ్రామంలో ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడి వాహనాలకు ఇబ్బందులు ఏదురకొంటున్నారన్న సమాచారంతో చిలాపూర్ గ్రామ సర్పంచ్ శానగొండ స్వరూప ఆదేశానుసారం యువజన కాంగ్రెస్ నాయకులు శానగొండ శరత్ కుమార్ తమ సొంత డబ్బులతో గ్రామ ప్రజలకు,వాహన తరులకు ఇబ్బంది కలగకుండా తమ స్వంత డబ్బులతో సిమెంటుతో గుంతలు పూడ్చి మానవత్వాన్ని చాటుకున్నారు.ఇతను చేసిన కృషికి గ్రామస్తులు, వాహన దారులు కృతజ్ఞతలు తెలిపారు.

## రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయం



**-సర్కిల్ ఇన్స్పెకర్ శివలింగం...**

**జహీరాబాద్, జనవరి 12 (మన వార్త):** రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని జహీరాబాద్ పట్టణ సీఐ శివలింగం, ఎస్ఐ వినయ్ కుమార్ లు అన్నారు. స్వామి వివేకానంద 163 వ జయంతిని పురస్కరించుకుని జహీరాబాద్ పట్టణ పద్మశాలి భవన్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జహీరాబాద్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివలింగం, ఎస్ఐ వినయ్ కుమార్ లు పాల్గొని రక్తదానం చేసిన వారికి అభినందన రక్తదాన ధృవీకరణ పత్రాలు అందజేశారు. గత ఆరు సంవత్సరాలుగా ఈ మహా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు అంబటి ప్రశాంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి గడ్డం రమేష్, కోశాధికారి నాగారు పరమేశ్వర్, గాజుల రామకృష్ణ, నామాల సునీల్, వినోద్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రత స్లోగన్స్ ఇస్తూ ప్ల కార్డు ప్రదర్శిస్తూ ర్యాలీ



**-న్యాయమూర్తి సాయి, రమాదేవి,సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్,రవాణా శాఖ ఆధ్వర్యంలో...**
**-వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పైన చట్టపరమైన చర్యలు...**

**సిద్దిపేట జిల్లా, జనవరి 12, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి, రమాదేవి,ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిద్దిపేట, సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్ సిద్దిపేట రవాణా శాఖ కలిసి సిద్దిపేట కోర్ట్ నుండి విక్టరీ చౌరస్తా వరకు రోడ్డు భద్రత స్లోగన్స్ ఇస్తూ ప్ల కార్డు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి, రమాదేవి,మాట్లాడుతూ అందరూ కచ్చితంగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించి వాహనాలు నడపకూడదని మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, డ్రంకన్ డ్రైవ్ లో పట్టుపడితే 10000 రూపాయల జరిమానా విధిస్తున్నామని రెండవసారి పట్టుబడితే కచ్చితంగా జైలు శిక్ష విధించబడుతుందని చెప్పారు, అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడపవాలని, ఫోర్ వీలర్ వెహికల్స్ నడిపే వాళ్లు సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు, అదేవిధంగా సిద్దిపేట పట్టణంలో కూడా హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపే ద్విచక్ర వాహనాలకు కూడా కచ్చితంగా చలానా విధించవలసిందిగా పోలీస్ శాఖకు సూచించారు అందరూ తప్పకుండా ట్రాఫిక్ నియమాలు పాటించండి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు, రవాణా శాఖ అధికారులు నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం



**ములుగు జిల్లా జనవరి12 మన వార్త ప్రతినిధి** మల్లంపల్లి మండల ఇనిన్చార్జ్ మరియు నియోజకవర్గ కో-ఆర్డినేటర్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు-గొల్లపల్లి.రాజేందర్ గౌడ్ మల్లంపల్లి మండలం నుంచి భారీగా కార్యకర్తలు,నాయకులు తరలివచ్చి ఘనంగా స్వాగతం తెలపాలని దిశానిర్దేశం చేశారుని తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి-ణతీ,,ధనసరి.అనసూయ(సీతక్క) ఆదేశాలమేరకు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు-పైడాకుల.అశోక్ సూచన మేరకు ఈ కార్యక్రమంలో భాగంగానిరూజూ మాజీ చైర్మన్-బొక్క.సత్తిరెడ్డి,ఆత్మచైర్మన్-కొండం.రవీందర్ రెడ్డి,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి-వెంకన్న గౌడ్,మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు-వాకిడి.రామకృష్ణారెడ్డి,మల్లంపల్లి సర్పంచ్-శ్యాంరావు,మల్లంపల్లి మాజీ ఉపసర్పంచ్-శ్రీకాంత్ రెడ్డి,పందికుంట సర్పంచ్-రమణారెడ్డి, రామచంద్రాపూర్ సర్పంచ్-ప్రతాప్ రెడ్డి,గుత్తూర్ తండ సర్పంచ్-రాజు నాయక్,దేవానగరం సర్పంచ్-సంతోష్ జిల్లా నాయకులు,మండల నాయకులు,గ్రామ కమిటీ అధ్యక్షులు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు

## గిరిజనుల అర్జీలు స్వీకరించిన ఐటీడీఏ అధికారి డేవిడ్ రాజ్



**భద్రాచలం, జనవరి 12: (మన వార్త ప్రతినిధి).**గిరిజన దర్బార్‌లో దరఖాస్తులు సమర్పించిన అర్హులైన గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ గ్రామాల నుంచి వచ్చిన గిరిజనుల అర్జీలను ఆయన స్వీకరించారు. పోడు భూములు, పట్టాలు, రుణాలు, విద్యుత్ సదుపాయాలు, వైద్య సహాయం తదితర సమస్యలపై వచ్చిన అర్జీలను పరిశీలించి, అర్హులకు పథకాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## మద్యం సేవించి వాహనాన్ని నడిపిన 15 గురికి 1,53,500/- వేల జరిమానా



**-డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 17 మందికి ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున 85,000 రూపాయల జరిమానా...**


**-మొత్తం జరిమానా డబ్బులు 2,38,500/-...**

**-మద్యం సేవించి వాహనాలు నడపవద్దు....**

**-డ్రైవింగ్ లైసెన్స్ లేకుండాని వాహనాలు నడపవద్దు...**

**సిద్ధిపేట జిల్లా,జనవరి 12, మన వార్త ప్రతినిధి** సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్ధిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 15 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 15 మందికి ₹1,53,500/- రూపాయల జరిమాన విధించారు.నిడ్రైవింగ్ లైసెన్లేని 17 మందికి 85,వేల జరిమానా విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడ్డ వాళ్ల కి పదివేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.నిడ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు.

## పుంజులంగడిలో ఎంట్రీఫీజుతో నిలువు దోపిటి



**-మొదటి గెట్ వద్ద 500 ,రెండవ గెట్ 1000, మూడవ గెట్ 1500 రూపాయలు ఎంట్రీకి వసూలు...**

**-పందెం రాయుళ్ళు,తిలకించుటకు వెళ్లేవారు ఇంత ఇవ్వడమా అంటు ఆవేదన...**

**-ములుగు జిల్లా పందెం రాయుళ్ల జేబులు గుల్ల...**

**వాజేడు జనవరి 12 మనవార్త** రాష్ట్ర సరిహద్దు వాజేడు మండలం టేకులగూడెం గ్రామానికి అనుకోని ఉన్న తాళ్లగూడెం గ్రామం,బీజపూర్ జిల్లా, ఛత్తీస్గఘ్ రాష్ట్రంలో నిర్వహిస్తున్న కోడిపందెలకు ఏళ్లిన పందెం రాయుళు ళ్ళ,తిలకించు వారి దగ్గర లోనకు పోవుటకు అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆవేదన చెందుతున్నారు.కోడి పుంజుల పోట్లాటను తిలకించుటనికి లోనకు పోవుటకు మొదటి గేటు దగ్గర 500, రెండవ గేటు వద్ద 1000, మూడవ గేటు వద్ద 1500 రూపాయలు అధికంగా వాసులు చేస్తున్నారని పందెం రాయుళ్ళు ఆవేదన చెందుతున్నారు.ప్రతి శుక్రవారం రోజున ఎంట్రీకి 300 రూపాయలు తీసుకునే వారని, గత సంవత్సరం డిసెంబర్ 31,2026 జనవరి 1,11, తేదీలలో అధికంగా వసూలు చేసారని,సంక్రాంతి పండుగకు ఇలాగే అధికంగా వాసులు చేసేలా నిర్వాహకులు ఉన్నారని పందెం రాయుళ్ళు అంటున్నారు.తాళ్లగూడంలో నిర్వహిస్తున్న కోడి పందెలా వలన ములుగు జిల్లా నుండి అధికంగా వెళ్తుండటంతో కోడి పుంజులకు కత్తులు కట్టి పోట్లాట పెట్టడంతో పుంజులకు తీవ్ర గాయాలు, మరణాలు అవుతున్నాయి.బెట్టింగ్ డబ్బు ఆశతో కొందరు అప్పుల్లో కురుకపోతున్నారు. కుటుంబ కలహాలు,ఆర్థిక నష్టాలు పెరిగిపోతున్నాయి. కోడిపందెలు ఒకప్పుడు గ్రామీణ వినోదం,సంప్రదాయ ఉత్సవంగా ఉన్నప్పటికీ హింస,అక్రమ వ్యవహారాలకు దారితిస్తున్నాయి. నేటి సమాజంలో మానవత్వం, చట్టపలాన,జంతు సంక్షేమం ముఖ్యమైనవి.కాబట్టి సంప్రదాయం పేరుతో హింసాను సమర్ధించకుండా,ఆరోగ్యకరమైన,చట్టభద్ధమైన వినోదా మార్గాలను ప్రోవహించాల్సిన అవసరం ఉంది. అప్పుడే పండుగలకు నిజమైనా ఆనందం నిలుస్తుంది.

## ధర్మా రెడ్డి కాలనీలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**-భారీగా తరలివచ్చిన ప్రజలు పండుగ వాతావరణంలో కళా వైభవం...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, జనవరి 12 మన వార్త:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ధర్మా రెడ్డి కాలనీలో బీజేపీ నాయకురాలు కరుణశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా




జరిగాయి. ఈ కార్యక్రమానికి కాలనీ వాసులు భారీ సంఖ్యలో తరలివచ్చి పండుగ శోభను మరింత పెంచారు. మహిళలు రంగురంగుల ముగ్గులతో తమ కళా ప్రతిభను ప్రదర్శిస్తూ సంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబించారు.నిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి హాజరై మాట్లాడుతూ, సంక్రాంతి వంటి పండుగలు మన సంప్రదాయాలను, కుటుంబ విలువలను కాపాడే గొప్ప పండుగలని పేర్కొన్నారు. మహిళల కళా నైపుణ్యాన్ని ప్రోత్సహించే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి అవసరమని ఆమె అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు.నిఈ వేడుకల్లో బీజేపీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు మల్లా రెడ్డి, డివిజన్ అధ్యక్షులు అజయ్ రెడ్డి, ప్రసన్న, మాచర్ల శ్రీనివాస్, ఉదయ్ ప్రకాష్, అనురాధ, దేవి, వీరేందర్, సుధ తదితరులు పాల్గొని కార్యక్రమానికి మరింత ప్రాధాన్యత చేకూర్చారు. వారు మాట్లాడుతూ, స్థానిక మహిళల భాగస్వామ్యంతో జరిగిన ఈ ముగ్గుల పోటీలు కాలనీలో ఐక్యతను, ఉత్సాహాన్ని పెంచాయని తెలిపారు.నిపోటీల్లో పాల్గొన్న మహిళలకు ప్రోత్సాహకంగా బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమం మొత్తం పండుగ ఉల్లాసం, సాంప్రదాయ వాతావరణంతో ఉత్సవంగా కొనసాగింది.

# విద్యారంగ అభివృద్ధికి పెద్దపీట...



**మంచిర్యాల, జనవరి 12 (మన వార్త ప్రతినిధి):**రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. సోమవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల బాలికల వసతి గృహ భవనాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ, అదనపు గదుల నిర్మాణం ఇతర అభివృద్ధి పనులు చేపట్టి విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా పోషక విలువలతో కూడిన మెనూ అమలు చేస్తుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్యా బోధన అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం కోటపల్లి మండలం కొల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మైనింగ్ ఎడి జగన్మోహన్ రావు, కోటపల్లి మండల తహశీల్దార్ రాఘవేంద్ర, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో ఆన్ లైన్ లో మన ఇసుక వాహనం వెబ్ సైట్ ద్వారా ఇసుకను బుక్ చేసుకున్న వినియోగదారులకు తక్కువ ధరకు అధికారికంగా ఇసుకను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇసుక అక్రమ రవాణాతో ప్రభుత్వానికి పన్ను నష్టం జరుగుతుందని, సరైన విధంగా ఇసుకను అందించి ప్రభుత్వం పొందే పన్ను ద్వారా మరింత మంది అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ లలో జిపిఎస్, డ్రోన్, సాటిలైట్ల ద్వారా ఇసుక త్రవ్వకాలు, రవాణా వ్యవస్థను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. సోషల్ మీడియాలో జరుగుతున్న అవాస్తవ ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని, వినియోగదారులకు సకాలంలో ఇసుకను తక్కువ ధరకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ అభివృద్ధి నిర్మాణాలకు ఇసుకను ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం పంపిణీ ఇతర పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాలలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసి మండలాల వారీగా ఆన్ లైన్ ఇసుక వాహనం బుకింగ్ ప్రకారం అందించడం జరుగుతుందని తెలిపారు. ముల్కల్ల ఇసుక రీచ్ నుండి మందమర్రి, క్యాతనపల్లి, ఇందారం ఇసుక రీచ్ నుండి జైపూర్, భీమారం, కొల్లూర్ ఇసుక రీచ్ నుండి కోటపల్లి, చెన్నూరు, వేమనపల్లి ప్రాంతాలకు నిబంధనల ప్రకారం ఇసుక అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ట్రాక్టర్లు రైతు పొలాల నుండి వెళ్ళినట్లయితే సంబంధిత రైతుకు నష్టపరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసి ఇసుక వాహనం ద్వారా సరఫరా చేయడంతో స్థానిక ట్రాక్టర్ నిర్వాహకులకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మొదటిసారి జరిమానా, 2వ సారి వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెన్నూరు శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో 80లక్షల రూపాయల విలువైన వ్యవసాయ పరికరాలను రాయితీ క్రింద రైతులకు అందజేశారు. మండలంలోని కన్నెపల్లి, లంబాడిపల్లి ఐకెపి సెంటర్ గ్రౌండ్ లో నిర్వహించిన ముగ్గుల పోటీకిలకు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ చెన్నూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమీకృత కూరగాయల మార్కెట్ ను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. చెన్నూరు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి చెన్నూరు పట్టణంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించి వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వరుసగా ఐదు రోజులు మార్కెట్ కు సెలవులు..




**జమ్మికుంట, జనవరి 12( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట పత్తి మార్కెట్ కు వరుసగా ఐదు రోజుల పాటు సెలవులు వున్నట్లు వ్యవసాయ నిమార్కెట్ ఛైర్ పర్సన్ పుల్లూరి స్వప్న- సదానందం తెలిపారు. 14 వ తేదిన భోగి,15 వ తేదీన మకర సంక్రాంతి, 16వ తేదిన కనుమ పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవులు,17 శనివారము వారాంతపు మార్కెట్ యార్డుకు సెలవు,18 ఆదివారము సాధారణ సెలవు వున్నట్లు తెలిపారు. తిరిగి 19 సోమవారము రోజున మార్కెట్ పున: ప్రారంభమవుతుందని రైతులకు, అడ్తి,ఖరీదు వ్యాపారస్తులు, గుమస్తాలకు, దాడువాయిలకు,హమాలీ కార్మికులకు తెలిపారు. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను సెలవు రోజులలో తమ సరుకులను మార్కెట్ యార్డుకు తరలించవద్దని కోరారు.

## జిల్లాలో నూతన గౌడ సర్పంచ్ ఉపసర్పంచ్‌లకు ఆత్మీయ సత్కారం...

**రాజన్న సిరిసిల్ల జిల్లా,జనవరి 12 (మన వార్త ప్రతినిధి):**రాజన్న సిరిసిల్ల జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లకు సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా గౌడ ఆఫీషియల్స్,ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో (గోపా) ఆత్మీయ సత్కార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోపా రాష్ట్ర అధ్యక్షుడు



బండి సాయన్న గౌడ్,జిల్లా గౌడ సంక్షేమ సంఘ అధ్యక్షుడు చిదుగు గోవర్ధన్ గౌడ్ హాజరై జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లను శాలువాలతో సన్మానించి ఫీల్డ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని,ప్రజల నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తూ గ్రామాలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఇల్లంతకుంట మండలం నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనంతారం గ్రామ సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం,వల్లంపట్ల సర్పంచ్ నేరెళ్ల విజయ్ గౌడ్,పొత్తూరు ఉపసర్పంచ్ బండారి నరేష్ గౌడ్,కందికట్కూర్ ఉపసర్పంచ్ దొమ్మేటి అజయ్ గౌడ్,రహీంఖాన్‌పేట ఉపసర్పంచ్ గడ్డమీది పద్మ, గాలిపల్లి ఉపసర్పంచ్ రావుల శ్రీకాంత్ గౌడ్,సోమరం పేట ఉపసర్పంచ్ గౌని శ్రీనివాస్ గౌడ్,వెంకట్రావుపల్లి ఉపసర్పంచ్ అణగోని అవినాష్ గౌడ్‌లను ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా గోపా అధ్యక్షులు కంచర్ల అమరేందర్ గౌడ్,గోపా ప్రధాన కార్యదర్శి విక్కుర్తి లక్ష్మీనారాయణ గౌడ్,గోపా కోశాధికారి పదిరే బాలగౌడ్,గోపా సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ గౌడ్,గోపా సిరిసిల్ల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీధర్ గౌడ్,గోపా సిరిసిల్ల పట్టణ కోశాధికారి బుర్ర నాగరాజు గౌడ్‌తో పాటు జిల్లా అధ్యక్షులు,ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాల నిర్మాణాలపై సమీక్ష

**సిద్దిపేట జిల్లా,జనవరి 12, మన వార్త ప్రతినిధి** ప్రపంచంతో పోటీపడే విధంగా రాష్ట్ర విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉద్దేశంతో ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ భవన నిర్మాణాలను



త్వరగా పూర్తి అయ్యేలా పర్యవేక్షించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం హైదరాబాదు నుండి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాల నిర్మాణాలపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో సెక్రటేరియట్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పాల్గొన్నారు. నిఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా తెలంగాణ విద్యార్థులను తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో పాటు ఉమ్మడి కుటుంబంగా తెలంగాణ సమాజానికి తీర్చిదిద్దాలనే గొప్ప ఆశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర మంత్రి మండలి విధానపరమైన నిర్ణయం తీసుకొని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాల వారీగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలని చర్యలు తీసుకోవడం జరిగిందని అయ్యా జిల్లాల్లో ప్రారంభమైన పాఠశాల భవనాల నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా చూడాలని అదేవిధంగా ఇంకా సాంక్షన్ అయ్యి నిర్మాణాలు ప్రారంభం కానీ ప్రాంతాల్లో వెంటనే నిర్మాణాలకు ప్రారంభించాలని, జిల్లా కలెక్టర్లు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పనులు జరిగేల చూడాలని అన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రతి స్కూల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వాటి ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులనిర్మాణ పనులను పరిశీలిస్తామని అన్నారు. క్వాలిటీలో ఎక్కడ తేడా రాకుండా థర్డ్ పార్టీ ఏజెన్సీ ద్వారా క్వాలిటీని పర్యవేక్షిస్తామని అన్నారు. నిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ జిల్లాలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభమైందని ఆగస్టులో భూమిని అప్పగించి పనులు ప్రారంభం చేయడం జరిగిందని భవన నిర్మాణం వేగంగా జరుగుతుందని ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నామని తెలిపారు.నిఈ కార్యక్రమంలో డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఈడబ్ల్యూ ఐడిసి డిఇ, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ని స్థానిక సర్పంచ్ అమర్ సింగ్ నాయక్ తో కలిసి ప్రారంభించిన కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



**కల్వకుర్తి.జనవరి 12 మన వార్త ప్రతినిధి** కడ్తాల్ మండల కేంద్రంలో క్రికెట్ పోటీలను మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ మెమోరియల్ చేరిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్ స్థానిక సర్పంచ్ అమర్ సింగ్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్ స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పడానికి ముఖ్య పాత్ర పోషిస్తాయని చెప్పారు. మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని యువత చెడు దారుల్లో వెళ్లకుండా క్రీడల వైపు దృష్టి సరించాలని శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వం కూడా క్రీడల వల్ల పెంపొందుతుందని గ్రామ యువత క్రీడల్లో ప్రతిభ చూపి కడ్తాల్ మండలానికి మంచి పేరు తేవాలని ఆయన అన్నారు.యువకులు క్రీడలపై, చదువుపై అవగాహన పెంచుకోవాలని, ప్రభుత్వం నిషేధించిన గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఈమధ్య ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ హెల్మెట్ పెట్టుకొని వాహనాలు నడపాలని ఆయన సూచించారు. క్రీడాకారుల కోరిక మేరకు క్రీడాకారులతో కలిసి సరదాగా క్రికెట్ ఆడి అలరించిన కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ ఈ కార్యక్రమంలో , ఉప సర్పంచ్ రమేష్ నాయక్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ వార్డ్ సభ్యులు దేవు, రాజు ,పవన్, జైపాల్ నాయకులు సామ్య అమర్ సింగ్ గణేష్ నాగేశ్వర రాజు శ్రీను చందు భాస్కర్ క్రీడాకారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులను వేగవంతం చేయాలి



**–జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, జనవరి 12 (మన వార్త ప్రతినిధి):** జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణ పనులను చేపట్టిందని, ఈ క్రమంలో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలి..

**–జిల్లా కలెక్టర్ కె. హైమావతి...**

**సిద్దిపేట జిల్లా,జనవరి 12, మన వార్త ప్రతినిధి** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి



దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సంబంధిత అధికారులను ఆదేశించారు. నిసోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.నిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..నిప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 116 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు.నిఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కల్వకుర్తిని జిల్లా చేస్తే మున్సిపల్ ఎలక్షన్లో పోటీలో ఉండం – ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సవాల్ విసిరిన మాజీ జాతీయ బిసి కమిషనర్ తల్లోజు ఆచారి

**కల్వకుర్తి. జనవరి 12 మన వార్తా ప్రతినిధి** పూర్వపు కల్వకుర్తి సమితి,ఆమనగల్లు సమితి, వెల్దండ,మాడుగుల,కడ్తాల్, [illegible]



జిల్లాను ఏర్పాటు చేయాలని బిజెపి నేత మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారిడిమాండ్ చేశారు.కల్వకుర్తి పట్టణం బిజెపి కార్యాలయంలో ఈరోజు నిర్వహించినప్రింట్&ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈప్రాంత వాసి ఎనుమల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నందున కల్వకుర్తి ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయినటువంటి కల్వకుర్తి జిల్లాను దివంగత ఉత్తమ పార్లమెంటేరియన్ సూదిని జైపాల్ రెడ్డి లేదా పుట్టపాగ మహేంద్ర నాథ్ పేర్లతో జిల్లాను ఏర్పాటు చేయాలని జిల్లాగా ఏర్పడితే కల్వకుర్తికి మెడికల్ కళాశాల వస్తుందని ఆ కళాశాలకు దివంగత యాడ్మా కిష్టారెడ్డి పేరు పెట్టాలని, రేవంత్ రెడ్డి రాజకీయ గురువు గోపాల్ రెడ్డి పేరుతో మెమోరియల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు అలాగే ఆమనగల్లుకుఆర్డీవోకార్యాలయం,రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటు చేసి, ఆర్టీవో కల్వకుర్తికి కలపాలని సూచించారు, ఈనెల జనవరి 16న దివంగత సూదిని జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా కల్వకుర్తి జిల్లాను ప్రకటించాలని సంక్రాంతి పండుగకు ఈ ప్రాంత ప్రజలకు జిల్లాను బహుమతిగా అందించాలని,దానికి రిటర్న్ గిఫ్ట్ గా బిజెపి పార్టీ తరఫున కల్వకుర్తి ఆమనగల్లు మున్సిపాలిటీల నుండి రాబోయే స్థానిక మున్సిపాలిటీ ఎలక్షన్లలో




పోటీనుంచిస్వచ్ఛందంగాతప్పుకుంటామని రెండు మున్సిపాలిటీలలో మీపార్టీ జెండా ఎగిరేసుకోవాలని బిజెపి పార్టీకి రాజకీయం కంటే ఈప్రాంత అభివృద్ధి ముఖ్యమని నంచలన నిర్ణయం తీసుకున్నారు...నిస్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా బిజెపి నాయకులతో కలిసి ఆచారి నివాళులు అర్పించారు, పలు పత్రికల క్యాలెండర్ ఆవిష్కరించారు,నిఈకార్యక్రమంలో బిజెపి నాయకులు, అసెంబ్లీ కన్వీనర్ యేన్నం శేఖర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ,జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ, జిల్లా కార్యదర్శి రాంభూపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్, సీనియర్ నాయకులు సూర్యకృష్ణ గౌడ్,నరేడ్ల శేఖర్ రెడ్డి,పాలకూర్లరవిగౌడ్,బాలస్వామి,పెద్దారి విజయ్,అభిలాష్ రెడ్డి,వాగుల్ దాస్ నరేష్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు కొల్లూరు శ్రీధర్,అభి గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి నాప శివ, కార్యదర్శి వెంకటేష్ యాదవ్,కోశాధికారి లక్ష్మీనరసింహ, కాళిదాస్ చారి,పుట్ట చంద్రశేఖర్, దామర్ల శేఖర్,దేరంగుల శివ,దేవర్ల మహేష్, తోడేటి అరవింద్ రెడ్డి, మాకం శ్రీనివాసులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు

**–బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్...**

**మంచిర్యాల, జనవరి 12 (మన వార్త ప్రతినిధి):** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో సత్వర చర్యలు తీసుకుంటామని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల



సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దండేపల్లి మండలం పెద్ద పేట గ్రామానికి చెందిన అగిడి పవన్ నిర్మించుకున్న ఇంటికి ఇంటి నెంబర్ కేటాయించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. జైపూర్ మండలం ముదిగుంట గ్రామపంచాయతీ కొత్తగూడెం లోని మొదటి వాడకు చెందిన కాలనీవాసులు తమ త్రాగునీటి అవసరాల కొరకు నూతన బోర్ వెల్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నెన్నెల మండలం కోనంపేట గ్రామానికి చెందిన పి రవీందర్ తనకు గల భూమి రికార్డులలో తక్కువగా చూపుతుందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నేపల్లి మండలం జజ్జరవెల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ వడుగుల శాంత తమ గ్రామంలో బంజరు దొడ్డి ఏర్పాటు కొరకు భూమిని కేటాయించాలని, గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ తన దరఖాస్తులు 2018- 19, 2019- 2020 సంవత్సరాలలో స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా నర్సరీలలో పెంచిన మొక్కలకు సంబంధించి డబ్బులు ఇప్పించాలని కోరారు. భీమారం మండల కేంద్రానికి చెందిన బర్ల చంద్రయ్య తాను గొర్రెల కాపరిని అని, వీధి కుక్కల దాడిలో 6 గొర్రెలు చనిపోగా, 2 గొర్రెల పరిస్థితి విషమంగా ఉందని తనకు నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నేపల్లి మండలం చింతపూడి గ్రామ రైతులు తమ గ్రామంలో గల చిర్రకుంట చెరువును కొందరు అక్రమంగా ఆక్రమించుకున్నారని, వ్యవసాయ బోర్లు వేయడంతో చెరువు కింద ఆయకట్టుకు సాగునీరు అందే పరిస్థితి లేదని, ఈ విషయంపై విచారించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, జిల్లా యువజన క్రీడా సేవల అధికారి హనుమంత రెడ్డి, జిల్లా విద్యాధికారి యాదయ్య, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, మనిషి విజ్ఞానంతో పాటు విలువలతో ఎదగాలని బోధించిన మహనీయుడు అని, యువతలో ఆత్మవిశ్వాసం, దేశభక్తి, సేవాభావాన్ని నాటారని అన్నారు. లేవండి, మేల్కొనండి, లక్ష్యాన్ని సాధించే వరకు ఆగకండి అని చెప్పిన వివేకానంద సందేశం నేటి యువతకు మార్గదర్శకమని తెలిపారు. యువత తమ శక్తిని సమాజ హితానికి వినియోగించి, ఉత్తమమైన మనసు, దృఢ సంకల్పం, సేవా ధృక్పథంతో యువత దేశాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ ఆఫ్ సింగరేణి ఎగ్జిక్యూటివ్ టోర్నమెంట్ 2025 విజేత కొత్తగూడెం రీజియన్ టీం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 12( మన వార్తా ప్రతినిధి )** కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ నందు గల ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం నందు ఇంటర్ రీజినల్ ఎగ్జిక్యూటివ్ క్రికెట్ టోర్నమెంట్ (క్రికెట్ ఆఫ్ సింగరేణి ఎగ్జిక్యూటివ్ టోర్నమెంట్) ఫైనల్ మ్యాచ్ కొత్తగూడెం రీజియన్ టీం తో బెల్లంపల్లి రీజియన్ టీం తలపడ్డాయి. ముందుగా బ్యాటింగ్ చేసిన కొత్తగూడెం రీజియన్ టీం 20 ఓవర్లకు 05 వికెట్లు కోల్పోయి 175 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించాక బెల్లంపల్లి రీజియన్ టీం 16 ఓవర్లకు 110 పరుగులకు అల్ అవుట్ (10 వికెట్స్) కోల్పోయి ఓడిపోయారు.నిగత సంవత్సరంలో బెల్లంపల్లి రీజియన్ టీం ఈ ఎగ్జిక్యూటివ్ టోర్నమెంట్ లో గెలుపొందింది మరియు 2025 సంవత్సరంలోనీ ట్రోఫీ కూడా విజేతగా నిలిచి ఉంటే రెండు పర్యాయాలు విజేత నిలిచింది, 2025 సంవత్సరంలో నిర్వహించిన టోర్నమెంట్ లో కూడా విజేతగా నిలిచినట్లయితే క్రీసెట్ టోర్నమెంట్ ట్రోఫీ ని మూడు పర్యాయాలు గెలిచిన టీంగా అర్హత పొంది ట్రోఫీని అందకుని ఉండేది కానీ కొత్తగూడెం రీజియన్ వారు ఈ సంవత్సరం గెలుపొందడంతో ట్రోఫీ ని బెల్లంపల్లి రీజియన్ టీం కు చెందకుండా చేశారు.నినిఈ కార్యక్రమము కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గారి అధ్యక్షతన, ముఖ్య అతిథిగా సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) శ్రీ కే.వెంకటేశ్వర్లు, విశిష్ట అతిథిగా డైరెక్టర్ (ఈ & ఎం), శ్రీ ఎం. తిరుమల రావు గార్లు విచ్చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) మరియు డైరెక్టర్ (ఈ & ఎం) ఎం. తిరుమల రావు గారు క్రెసిట్ క్రికెట్ టోర్నమెంట్ విన్నర్స్ మరియు రన్నర్స్ టీం లకు బహుమతులను బహూకరించారు అలాగే ఎగ్జిక్యూటివ్ టీం మరియు సీనియర్ ఎగ్జిక్యూటివ్ టీం ల పోటీల యందు కూడా కొత్తగూడెం అండ్ కార్పొరేట్ రీజియన్ టీం గెలుపొందింది. రన్నర్ ఆఫ్ టీం గా బెల్లంపల్లి అండ్ రామగుండం రీజియన్ టీం నిలిచారు అలాగే మహిళా ఎగ్జిక్యూటివ్ టీంలలో కొత్తగూడెం ఏరియా మహిళా ఎగ్జిక్యూటివ్ విజేతగా నిలవగా సత్తుపల్లి మహిళా ఎగ్జిక్యూటివ్ టీం రన్నరప్గానిలిచింది.ఈకార్యక్రమంలో డైరెక్టర్స్ గారితో పాటు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గారు, జిఎం (సిపిపి) మనోహర్ గారు, జిఎం (ఫైనాన్స్) ఎం. సుబ్బారావు, కొత్తగూడెం ఏరియా ఎస్. ఓ. టు జిఎం జీవి కోటిరెడ్డి, కొత్తగూడెం ఏరియా సిఎంఓఎఐ ప్రెసిడెంట్ ఎం.వి. నరసింహారావు, కే.విజయ వెంకటేశ్వర్లు, జి. మధురవాణి షాలేం రాజు, కమిటీ మెంబర్ పాలడుగు శ్రీనివాస్ మరియు ఎజిఎం(సివిల్) సిహెచ్ రామకృష్ణ ఎజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు ఇతర విభాగాధిపతులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## యువకులు స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి..

**–ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి రాజు పిలుపు...**

**ఇల్లంతకుంట,జనవరి 13(మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండల కేంద్రంలోని స్వామి వివేకానంద చౌరస్తా ఆవరణలో ఇల్లంతకుంట స్వామి వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మామిడి పర్శరాము ఆధ్వర్యంలో



స్వామి వివేకానంద 163వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి రాజు,ఇల్లంతకుంట మండల ఉత్సవ సమితి అధ్యక్షుడు డాక్టర్ జగన్ మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్ మోహన్ రావు మాట్లాడుతూ,ఈ సంవత్సరం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు జరుగుతున్న సందర్భంలో యువకులు స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకుని రాబోయే రోజుల్లో జరుగనున్న యువ సమ్మేళనాల్లో తత్ఫలితంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ,గ్రామంలోని యువకులు స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని,ప్రపంచ దేశాలకు హిందూ సంస్కృతి,సాంప్రదాయాలను తెలియజేసిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద ఆశించినట్లుగా యువకులు దేశానికి కావాలని అభిప్రాయపడ్డారు. యువత చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంటూ స్వామి వివేకానంద ఆశయాలను సాకారం చేయాలని వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట గ్రామ ఉపసర్పంచ్ మూగు నాగరాజు శర్మ, గ్రామ పాలకవర్గ సభ్యులు,ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్,ఆర్ఎస్ఎస్ జిల్లా పర్యావరణ సంయోజక్ బత్తిని ఆంజనేయులు,ఖండ కార్యవాహ తాటిపల్లి మహేష్,నార్ల రామ్ కిషన్,బొల్లం ధనుంజయ్, మధు పవన్,అమన్ అఖిల్,బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్,నాయకులు బత్తిని స్వామి,మల్లేశం,ఒగ్గు నరసయ్య యాదవ్,కునబోయిన బాలరాజు,శివ నిఖిల్,మామిడి హరీష్ నరేష్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 60 డివిజన్ల తుది ఓటర్ల జాబితా విడుదల



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 12 (మనవార్త ప్రతినిధి )** భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో తెలంగాణ మున్సిపాలిటిల చట్టం 2019లోని సెక్షన్ 11 , 12 ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారి చేసిన ఆదేశాలకు అనుగుణంగా, నగరపాలక సంస్థ, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని 60 డివిజన్ లకు సంభందించిన తుది ఓటర్ల జాబితా (డివిజన్ వారిగా) ను12 జనవరి 2026నాడు ప్రచురించడం జరిగినదని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత తెలియజేయడమైనది. ఈ తుది ఓటర్ల జాబితా నగరపాలక సంస్థ కొత్తగూడెం కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం,నిరెవిన్యూ డివిజినల్ కార్యాలయం మరియు అదనపు కలెక్టర్ (ఎల్బిఎస్ ) కార్యాలయములో అందుబాటులో కలవు. కొత్తగూడెం నగరపాలక సంస్థ పరిధిలోని మొత్తం 60 డివిజన్ సంభందించిన తుది ఓటర్ల జాబితా ప్రకారం ఓటర్ల సంఖ్య ఈ విధంగా ఉంది: మహిళలు 70,314 పురుషులు64,431 ఇతరులు 30నిమొత్తం ఓటర్లు 1,34,775 మంది ఉన్నారని మున్సిపల్ కమీషనర్ నగరపాలకసంస్థ కొత్తగూడెం కమిషనర్ సుజాత తెలిపారు

## సింగరేణి ఒప్పంద కార్మికులకు సి.యం.పి.యఫ్ ఖాతా(2023–24) పాస్ బుక్ ల పంపిణీ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 12 (మన వార్త ప్రతినిధి )** కొత్తగూడెం సివిల్ డిపార్ట్మెంట్ నందు నిర్వహించిన కార్యక్రమం లో సింగరేణి కార్పొరేట్ ఏరియాలో పనిచేయుచున్న ఒప్పంద కార్మికులకు సంబంధించి



2023–24 సంవత్సరం వరకు వారి వారి సి.యం.పి.యఫ్ ఖాతా నందు జమ అయిన డబ్బులకు సంబంధించిన సి.యం.పి.యఫ్ ఖాతా పాస్ బుక్ లను ఒప్పంద కార్మికులకు పంపిణీ చేశారు. జిఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్–1 కే.వంశీధర్ కుసుంభ విశిష్ట అతిధులుగా సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ ఎం.కనకమ్మ, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ హాజరై ఒప్పంద కార్మికులకు సి.యం.పి.యఫ్ ఖాతా(2023–24) పాస్ బుక్ లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒప్పంద కార్మికులు అందరూ కూడా సి.యం.పి.యఫ్ రికవరీ అయ్యే విధంగా చూసుకోవాలని దానివల్ల కలిగే ప్రయోజనాలు ప్రతి ఉద్యోగి తెలుసుకోవాలని, ఎట్టి పరిస్థితిలోనూ సిఎంపిఎఫ్ ను విత్ డ్రా చేసుకోవద్దని, క్రమం తప్పకుండా 10 సంవత్సరాలు సిఎంపిఎఫ్ ఉద్యోగుల ఖాతా నందు జమ అయితే వారికి వారి కుటుంభ సభ్యులకు పెన్షన్ సదుపాయం ఉంటుంది అని, భవిష్యత్తులో సి.యం.పి.యఫ్ ఖాతా నందు ఉన్న మొత్తము ఉద్యోగులు తెలుసుకునే విధంగా నూతన విధానాలను కూడా తీసుకువస్తున్నామని, త్వరలో 2024–25 సంవత్సరానికి సంబందించిన సిఎంపిఎఫ్ వివరాలను కూడా పాస్ బుక్స్ లో నమోదు చేసి ఇస్తామని తెలిపారు. జిఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమం లో సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్–1 కే.వంశీధర్ కుసుంభ, సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ ఎం.కనకమ్మ, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, సిఎంపిఎఫ్ ఆసిస్టంట్ కమిషనర్ పి.చిరంజీవి, డిజిఎం(. పర్సనల్) ఐఆర్ వింగ్ వై.వి.ఎల్.వరప్రసాద్, ఎస్ఈ సివిల్) పి.రాజేంద్ర ప్రసాద్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి. రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు,సిఎంపిఎఫ్ నుండి వి.సులోచన, వెంకటేశ్వర్లు, ఆసిస్టంట్ సూపరింటెండెంట్ ఏవి రమేష్ తో పాటు సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు, ఉద్యోగులు ఒప్పంద కార్మికులు పాల్గొన్నారు .

## ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాధపూర్వకంగా కలిసిన వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్ జనవరి 12 (మన వార్త)** కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావు సోమవారం సాయంత్రం మంథనిలో ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబును శాలువాతో సన్మానించారు. మంత్రి ఆశీస్సులు అందుకున్నారు. మంత్రి శ్రీధర్ బాబు రాజేంద్ర రావుకు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కరీంనగర్ నగర పాలక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి తీరాలని అందుకు అహర్నిశలు పాటుపడాలని రాజేందర్రావుకు సూచించారు. కరీంనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి రాజేందర్ రావు కు సూచించారు. బిఆర్ఎస్ బిజెపి కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని సలహా ఇచ్చారు.

## మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసిన వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్ జనవరి 12 (మన వార్త)** హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా మంత్రులు రాజేందర్ రావును శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రాజేందర్ రావు మంత్రులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ మరింత కష్టపడి పనిచేయాలనీ, కరీంనగర్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని రాజేందర్ రావుకు సూచించారు. కరీంనగర్లో వార్డు వార్డునా పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్లాలని పేర్కొన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో సమస్యల పరిష్కారానికి రాజేందర్రావు ప్రత్యేక దృష్టి పెట్టాలని నిధుల మంజూరుకు సంబంధించి కృషి చేస్తామన్నారు. అందరం కలిసి కరీంనగర్ కార్పొరేషన్ పై జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేద్దామని మంత్రులు పేర్కొన్నారు. కరీంనగర్లో సమస్యలు పరిష్కరిస్తూనే మరోవైపు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలనీ ఇందుకు అధికారులతో నిత్యం టచ్ లో ఉండాలనీ మంత్రులు వెలిచాల రాజేందర్రావుకు సూచించారు. తప్పకుండా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని రాజేందర్రావు తెలిపారు. నాయకులందరితో కలిసి సమిష్టిగా కాంగ్రెస్ పార్టీ విజయానికి కష్టపడి పని చేస్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, అధిష్టానం పెద్దలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక కాంగ్రెస్ నేతల సహకారంతో కాంగ్రెస్ పార్టీ అంటే కరీంనగర్ గుర్తుకు వచ్చేలా తీర్చిదిద్దుతామని రాజేందర్రావు పేర్కొన్నారు.ని ఘన స్వాగతం.. ని భారీ ర్యాలీకి ఏర్పాట్లు.. నికాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావు మొట్టమొదటిసారిగా మంగళవారం కరీంనగర్ కు రానున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వెలిచాల అభిమానులు మాజీ ప్రజా ప్రతినిధులు భారీ ఏర్పాట్లు చేపట్టారు. మంగళవారం ఉదయం 11 గంటలకు అల్గునూరు చౌరస్తాలో రాజేందర్రావుకు ఘన స్వాగతం పలకనున్నారు. అనంతరం పెద్ద ఎత్తున మోటార్ సైకిల్లు, కార్లు ఇతర వాహనాలతో ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ మేరకు అలుగునూర్ చౌరస్తా నుంచి గీత భవన్ చౌరస్తా మీదుగా డిసిసి కార్యాలయం వరకు ఏర్పాట్లు చేపట్టారు. అదేవిధంగా గీత భవన్ చౌరస్తాలో స్వాగత కార్యక్రమం ఉంటుంది. కరీంనగర్ పట్టణంతోపాటు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున తరలిరానున్నారు. మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంటకు డిసిసి కార్యాలయంలో రాజేందర్రావు ప్రెస్ మీట్ నిర్వహించనున్నారు. ఆయా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, సన్నిహితులు, వెలిచాల అభిమానులు సర్పంచులు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు.

## ఐడిఓసి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహా ఆవిష్కరణ



**–జిల్లా కలెక్టర్ కే. హైమావతి...**

**సిద్దిపేట జిల్లా, జనవరి 12 సిద్దిపేట జిల్లా** ఈనెల 13వ తేదీ మంగళవారం నాడు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన గనుల శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ప్రారంభిస్తారని అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమీక్ష మందిరంలో ప్రజావాణి కార్యక్రమానికి ముందు జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంగళవారం జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,జిల్లాలో వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారని దానిలో భాగంగా మధ్యాహ్నం 2:00 గంటలకు ఐడిఓసి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రారంభిస్తారని అందుకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్డిఓ నాగరాజమ్మ, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారుల తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవేదాద్రిలక్ష్మీనరసింహస్వామిఆలయంలో అన్నదాన కార్యక్రమానికి పడకల్ సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి విరాళం అందజేత



**కల్వకుర్తి.జనవరి 12 మన వార్తా ప్రతినిధి** తలకొండపల్లి మండలశీలోని శ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో మూడు రోజులుగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవాలయంలో మూడు రోజులుగా 2,50,000 వేల రూపాయలు తో అన్న ప్రసాదశీ నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, స్వామి దీక్ష చేయడమనేది చాలా క్లిష్టమైనదని అన్నారు. స్వామి ఆశీస్సులతో ప్రజలందరూఆయురారోగ్యాలతో,సుఖసంతోషంగా ఉండాలని శ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి నీ ఘనంగా సన్మానించి,అభినందించారు. ఈకార్యక్రమంలో ,ఆలయ కమిటీ ధర్మ కర్త శ్రీనివాస మూర్తి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలి



**వేములవాడ, జనవరి 12 (మన వార్త)**ఎస్సీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ ఆదేశించారు. నిజాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ వేములవాడ పట్టణానికి సోమవారం రాగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, ఏఎస్పీ రుత్విక్ సాయి పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. నిఈ సందర్భంగా భీమేశ్వర ఆలయ సమీపంలోని అతిథి గృహంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, ఏఎస్పీ రుత్విక్ సాయి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులతో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ వివిధ పథకాలు, అట్రాసిటీ కేసులు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. నిఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ మాట్లాడుతూ ఎస్సీ అట్రాసిటీ కేసుల్లో ఎంక్వైరీ వేగంగా పూర్తి చేసి చార్జీ షీట్ వేస్తే బాధితులకు న్యాయంతో పాటు ప్రభుత్వ నిబంధనల మేరకు పరిహారం అందుతుందన్నారు. ఆ దిశగాహో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నిజిల్లాలో ఎస్టీ పథకాల ప్రయోజనాలు అందిపుచ్చుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. వారి సమస్యలను జిల్లా యంత్రాంగానికి తెలియజేసేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని ఎస్సీ సంక్షేమ హాస్టళ్లలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారు? మెనూ, అంబేద్కర్ ఓవర్సీస్ విదేశీ విద్యా నిధి, కులాంతర వివాహాలకు ప్రోత్సాహకం పై ఆరా తీశారు. నికులాంతర వివాహాలకు ఇటీవల ఇద్దరికి రూ. 2 లక్షల 50 వేల ఫిక్స్డ్ బాండ్ లు అందజేశామని, అంబేద్కర్ ఓవర్సీస్ విదేశీ విద్యా నిధి కింద ఎనిమిది మంది విద్యార్థులకు ఒక్కొకరికి రూ.20 లక్షల చొప్పున మొత్తం రూ. 1కోటి 80 లక్షలు లబ్ధిదారులకు అందించామని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడి దృష్టికి తీసుకువెళ్లారు. అన్ని ఎస్సీ సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెడుతున్నామని, కాస్మొటిక్ చార్జెస్, యూనిఫాం, బుక్స్ అందిస్తున్నామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. నిభీమేశ్వర ఆలయంలో పూజలునిజాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాం చందర్ భీమేశ్వర ఆలయానికి చేరుకోగా, అర్చకులు స్వస్తితో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామి వారికి రాం చందర్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనకు ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం బద్ది పోచమ్మ అమ్మవారికి పూజలు చేశారు నికార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి, ఏఎస్పీ రుత్విక్ సాయి, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, ఇన్చార్జి ఎస్సీ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భాజపా భూత్ నిర్మాణ్ అభియాన్ ఇల్లంతకుంట మండలంలో నిర్వహణ..

**-మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ నేతృత్వంలో కార్యకర్తలకు ప్రేరణ...**

**ఇల్లంతకుంట,జనవరి 12 (మన వార్త ప్రతినిధి):** భారతీయ జనతా పార్టీ ఇల్లంతకుంట మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ నేతృత్వంలో సోమవారం బూత్ నిర్మాణ్ అభియాన్ మండల కార్యశాల నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుజ్జ శ్రీనివాస్,జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుజ్జ శ్రీనివాస్ మాట్లాడుతూ,భాజపా పార్టీ గ్రామ గ్రామాన,పల్లెల నలుమూలల విస్తరించి ఉందని,ప్రజల మనసుల్లో పార్టీ బలంగా ఉందని గుర్తుచేశారు. అందువల్ల ఈ అవకాశాన్ని సమర్థంగా ఉపయోగించాలని,భూత్ అధ్యక్షులు,శక్తి కేంద్రం ఇన్చార్జులు,ఎంపిటిసి ప్రభారీలు,మండల అధ్యక్షులు అందరూ పార్టీ కోసం సమయం ఇచ్చి పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే మండల పరిషత్ మరియు అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం సాధించేందుకు కింద స్థాయి కార్యకర్తల నుండి పై స్థాయి నాయకులు వరకు అందరూ కలసి పని చేయవలసిన అవసరాన్ని వివరించారు. అలాగే,కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడం,లబ్ధిదారుల అభిప్రాయాన్ని సేకరించడం వంటి బాధ్యతలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బత్తిని స్వామి,సీనియర్ నాయకులు రోడ్ల మధుసూదన్,మేకల మల్లేశం,అమ్ముల అశోక్,మామిడి హరీష్,కొలనూరు ముత్తవ్వ,మండల నాయకులు గుంటి మహేష్,భూత్ అధ్యక్షులు,ఎంపిటిసి ప్రభారీలు,శక్తి కేంద్రం ఇన్చార్జిలు,వార్డు సభ్యులు,జిల్లా స్థాయి కార్యకర్తలు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## పెద్దలింగాపూర్‌లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన గ్రామ సర్పంచ్, ఎస్సై..

**-యువకులకు క్రీడా స్ఫూర్తి అందజేశారు...**

**ఇల్లంతకుంట,జనవరి 12 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో కింగ్స్ లేవన్ పిఎల్పి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ సోమవారం గ్రామ సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య,ఇల్లంతకుంట మండల స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ వారిచే ప్రారంభించబడింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,క్రీడల ద్వారా యువతకు మానసిక ఉల్లాసం లభిస్తుందని,చెడు అలవాట్ల నుండి దూరంగా ఉండాలని,క్రమశిక్షణతో ప్రవర్తిస్తూ అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. ఆటల ద్వారా ఆరోగ్యం,స్నేహభావం,క్రమశిక్షణకు కూడా సహకారం లభిస్తుందని,గెలుపు,ఓటములు సహజమని,క్రీడా స్ఫూర్తిని చాటాలని క్రీడాకారులకు సూచించారు. సీనియర్ క్రీడాకారులను ఆటలో పాల్గొనడానికి ప్రోత్సహించాలని,ప్రతిభ గల క్రీడాకారులకు అవకాశాలు ఉన్నాయని,క్రీడా పోటీల ఏర్పాటు గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల నైపుణ్యతను బయటకు తేవడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఎలవెని రమేష్,వార్డు సభ్యులు,మాజీ సర్పంచ్ గొడిశేల జితేందర్ గౌడ్,నాయకులు కేతిరెడ్డి నవీన్ రెడ్డి,ఎద్దు కుమార్,మాతిరెడ్డి కిరణ్ రెడ్డి,మిసరగాండ్ల అనిల్,కదేర కర్ణాకర్ రెడ్డి,రేగుల బిక్షపతి,కదెర రాజు,అలాగే గ్రామ యువకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

**-సీఎస్ రామకృష్ణారావునికలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్...**

**రాజన్న సిరిసిల్ల, జనవరి - 12 (మన వార్త)** మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని సీఎస్ రామకృష్ణారావు ఆదేశించారు. నిసీఎస్ రామకృష్ణారావు కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని, తగినంత అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారో లేరో పరిశీలన చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సామగ్రి సమకూర్చుకోవాలని పేర్కొన్నారు. ఎఫ్ఎస్టీ, ఎస్ ఎస్ టీ బృందాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వివరించారు. ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ వెలువడగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిడ్డంగా అమలయ్యేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై జిల్లాల వారీగా కలెక్టర్లను పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఫొటో ఎలక్టరోల్స్ జాబితా, డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలు, తదితర అంశాల వివరాలను సిఎస్ కు జిల్లాల వారీగా కలెక్టర్లు వివరించారు. ని ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్లోని సమావేశ మందిరం నుంచి ఇన్ ఛార్జ్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారుల నియమాకానికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించారు. సమన్వయంతో పనిచేసి ఎన్నికల నిర్వహణలో లోటుపాట్లు లేకుండా చూడాలని అన్నారు. ని వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్, డీఈవో వినోద్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు ఖాదీర్ పాషా, అన్వేష్, ఎన్నికల విభాగం అధికారులు ప్రవీణ్, అన్సార్, మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.




## యంగ్ ఇండియా సమీకృత గురుకులాల పనుల్లో వేగం పెంచాలి

**రాజన్న సిరిసిల్ల, జనవరి 12 (మన వార్త)** యంగ్ ఇండియా సమీకృత గురుకులాల పనుల్లో వేగం పెంచాలని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి ప్రారంభించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. నియంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంపై ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణా రావు, టీజీఈడబ్ల్యూఐడీసీ ఎండీ గణపతితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, టీజీఈడబ్ల్యూఐడీసీ అధికారుల కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. నిఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించి పోటీ ప్రపంచంలో నిలబడేలా తీర్చిదిద్దే ఉద్దేశంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిప్రస్తుతం కొనసాగుతున్న ఎస్సీ, ఎస్టీ, బిసి రెసిడెన్షియల్ పాఠశాలలా కాకుండా అందరికీ ఒకే చోట ఉమ్మడి కుటుంబంలా సకల సౌకర్యాలతో పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా 79 పాఠశాలలు మంజూరు కాగా 76 పాఠశాలలకు టెండర్లు పూర్తి కాబడి 18 పాఠశాలల్లో పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. నిసమీక్షలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా విద్యాధికారి వినోద్ తదితరులు పాల్గొన్నారు.




## ఏజెన్సీ హక్కులకై నేతకాని కులస్థుల ధర్నా




**జనవరి 12 ,ములుగు( మనవార్త )** ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న నేతకాని కులస్తులకు ఏజెన్సీ హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ములుగు జిల్లా కేంద్రంలో బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఏజెన్సీ నేతకాని సంఘం ములుగు జిల్లా నాయకులు జాడి రమేష్, సెగ్గం రమణకర్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ధర్నా కార్యక్రమం అనంతరం ములుగు జిల్లా కలెక్టరేట్ లో వినతిపత్రం అందజేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాడి ఈశ్వర్ నేతకాని సంఘం అధ్యక్షులు దుర్గం సమ్మయ్య నేతకాని మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో తర తరాలుగా నివసిస్తున్న నేతకాని కులస్తులకు ఏజెన్సీలో ఉన్న పూర్తి స్థాయి చట్టాలు, హక్కులు వర్తించేటట్టు చట్ట సవరణ చేయాలనీ,తక్షణమే ఏజెన్సీ నేతకాని అభివృద్ధి సంస్థ 2000 వేల కోట్లతో ఏర్పాటు చేయాలని,తక్షణమే మా కులస్తుల సాగు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని,విద్య ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, 1/70 యాక్ట్, పిసా చట్టాలలో మా నేతకాని కులస్తులను భాగస్వాములు చేస్తూ చట్ట సవరణ చేయాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏజెన్సీ నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాడి ఈశ్వర్ నేతకాని,సంఘం అధ్యక్షులు దుర్గం సమ్మయ్య నేతకాని పాల్గొన్నారు.

## ఓటర్ల ముసాయిదా చివరి జాబితా పబ్లికేషన్ పూర్తి..



**-మునిసిపల్ మేనేజర్ రాజిరెడ్డి, టిపివో శ్రీధర్...**

**జమ్మికుంట, జనవరి 12( మన వార్త ప్రతినిధి):** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీ ఓటర్ జాబితాను ఫైనల్ పబ్లికేషన్ చేసి జమ్మికుంట మునిసిపల్ కార్యాలయంలోని నోటిస్ బోర్డు లో కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆదేశాల మేరకు ప్రచురించడం జరిగిందని మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టిపివో శ్రీధర్ లు తెలిపారు. నిజరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా 30 వార్డులకు సంబంధించిన ఓటర్ల ముసాయిదా ను కార్యాలయంలోని ప్రకటనల బోర్డులో ప్రచురించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఫైనల్ పబ్లికేషన్ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్ రాజ్ కుమార్, టిపిబివో దీపిక,ఎఈ వికాస్, జేఏవో రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు వాణి, భాస్కర్, శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులో మహిళలకు ముగ్గుల పోటీలు..



**జమ్మికుంట, జనవరి 12( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈవెంట్స్, సౌండ్స్ వారి ఆధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. ముఖ్య అతిధిగా జమ్మికుంట మార్కెట్ ఛైర్ పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం హాజరై విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి గెలుపొందిన వారికీ 5,000 రూపాయలు,రెండవ బహుమతి గెలుపొందిన వారికీ 3,000 రూపాయలు,మూడవ బహుమతి గెలుపొందిన వారికీ 1,500 రూపాయలు ఛైర్ పర్సన్ శ్రీమతి పుల్లూరి స్వప్న - సదానందం చేతుల మీదుగా అందజేశారు. నిఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి హేమలత ,మార్కెట్ వైస్ - ఛైర్మెన్ ఎర్రం సతీష్ రెడ్డి, జమ్మికుంట మండలం పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక - శివ కుమార్ గౌడ్,మున్సిపల్ మాజీ ఛైర్ పర్సన్ దేశిని స్వప్నా కోటి,ని కాంగ్రెస్ నాయకులు,మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏకల్ విద్యాలయ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**జోగులాంబ గద్వాల జనవరి 12 : (మన వార్త ప్రతినిధి)** మండల కేంద్రంలోని నది అగ్రహారం గ్రామంలో ఏకల్ విద్యాలయ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. వివేకానంద జయంతి సందర్భంగా ఏకల్ విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి,గ్రామస్తులచే బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. అనంతరం స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు వేసి,ఆయన సందేశం చిన్నారులకు వివరించి,చివరగా విద్యార్థులు గ్రామంలో ర్యాలీ తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంచల్ ప్రశిక్షణ శరత్ కుమార్,సంచ్ ప్రముఖ్ మహేశ్వరి,మాతాజీ మహాలక్ష్మి మరియు గ్రామస్తులు ఏకల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ మండల యాదగిరికి ‘ రాష్ట్రస్థాయి సర్వోత్తమ సేవ పురస్కారం..



**జమ్మికుంట/ హుజూరాబాద్,12( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మండల యాదగిరి గత 30 సంవత్సరాలుగా పత్రికా రంగంలో విశిష్ట సేవలు గుర్తించి వారికి ‘ రాష్ట్రస్థాయి సర్వోత్తమ సేవ పురస్కారం‘ ప్రధానం చేశారు. మానవ విలువల పరిరక్షణ సేవా సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ప్రజాకవి నాగుల సత్యం గౌడ్ ఈ అవార్డుకు ఎంపిక చేయగా ఈ యొక్క అవార్డును హైదరాబాదులోని రవీంద్ర భారతి మెయిన్ హాల్లో .. పలు సంస్థల వ్యవస్థాపకులు, ఇంటర్నేషనల్ గ్లోబల్ ఈవెంట్ మరియు అంతర్జాతీయ భారత్ వరల్డ్ రికార్డ్ గ్రహీత కదరి వెంకటరమణరావు, ఈ కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ తెలంగాణ స్టేట్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా మరియు డాక్టర్ శివ నాగార్జున రెడ్డి, ఫిలిం ఆర్టిస్టు ఐశ్వర్య, డాక్టర్ పి. ఝాన్సీరామ్ లు శాలువా కప్పి, సర్వోత్తమ సేవా పురస్కారం అవార్డును ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు. యాదగిరి ఇలాగే జర్నలిస్టుగా మరిన్ని ఏళ్లపాటు సేవలందించి ప్రజలు ప్రభుత్వం చే గుర్తింపు పొంది మరెన్నో అవార్డులు, రివార్డులు, సత్కారాలు పొందాలని ఆకాంక్షించారు. పత్రికా రంగంలో పాతికేళ్లకు పైగా సేవ చేసే ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం జీవనోపాధి, ఆర్థిక సహాయం కల్పించాలని ఈ సందర్భంగా అతిథులు సూచనలు చేశారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు..



**జమ్మికుంట, జనవరి 12( మన వార్త ప్రతినిధి):** స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కొలకాని రాజు, ఆకుల రాజేందర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు గా ఆద్యాత్మిక మార్గంలో నడిచారని, స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్ర నాథ్ దత్తా అని తెలిపారు. వేదాంత, యోగ తత్త్వ శాస్త్రములలో సమాజముపై అత్యంత ప్రభావము కలిగించిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడని,తూర్పు దేశాల తత్త్వమును షికాగోలో జరిగిన ప్రపంచ మత జాతర (పార్లమెంట్ ఆఫ్ వరల్డ్ రెలిజియన్స్) లో 1893 లో ప్రవేశపెట్టాడు. అక్కడే షికాగోలోను, అమెరికాలోని ఇతర ప్రాంతాలలోను ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు. నితిరిగి భారత దేశం వచ్చి రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశాడు. ముప్పై తొమ్మిది ఏళ్ళ వయసు లోనే మరణించాడు. అతను చేసిన సేవలకు గుర్తింపుగా 1984 లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని “జాతీయ యువజన దినోత్సవం“గా ప్రకటించిందని చెప్పారు. భారతదేశ చరిత్రలలోనే ఒక ప్రముఖ వ్యక్తి. రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడు అని తెలిపారు. వివేకానంద ఆయా సాధనకు యువత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొంతుల రాజ్ కుమార్, కైలాసకొటి గణేష్, పాకాల రవిందర్, శశికళ, మోతె స్వామి, స్వరూప, నిరుపారాణి, కేస స్వరూప, రావుల శ్రీను, కొడ్లె నగేష్, బల్సుకూరి రాజేష్, తూడి రవిచందర్, మోడెం రాజు, కొమ్ము అశోక్, రాచపల్లి ప్రశాంత్, బూరుగుపల్లి రాము, శనిగరం రవి, శ్రీవర్తి అఖిల్, ఉడుగుల మహేందర్, అప్పాల రవిందర్, యాంసాని సమ్మయ్య, గట్టు రాకేష్, వీనవంక శివ, మేరుపూరి రాజు, పోడేటి అనిల్, బొజ్జ శరత్, పసునూటి శివ, దార కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 'విష్ణు విన్యాసం' పాటతో ఊహించని వివాదం..



**హైదరాబాద్** టాలీవుడ్‌లో కంటెంట్‌కు ప్రాధాన్యం ఇచ్చే నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న శ్రీవిష్ణు మరోసారి నవ్వులు పంచేందుకు సిద్ధమవుతున్నాడు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'విష్ణు విన్యాసం' పూర్తిగా హాస్యభరిత వినోదంగా తెరకెక్కుతోంది. నయన్ సారిక కథానాయికగా నటిస్తుండగా, యదునాథ్ మారుతీ రావు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఫిబ్రవరిలో విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో సినిమా ప్రమోషన్లు జోరుగా సాగుతున్నాయి.నిఈ క్రమంలో ఇటీవల విడుదలైన 'దేఖో విష్ణు విన్యాసం' పాట అనుకోకుండా వివాదానికి దారి తీసింది. పాటలో చూపించిన ఒక దృశ్యం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. అల్లు అర్జున్ అభిమానులు ఈ సన్నివేశాన్ని తీవ్రంగా తప్పుబడుతున్నారు.నివివాదానికి కారణం ఏమిటంటే.. అల్లు అర్జున్‌కు ప్రత్యేక గుర్తింపుగా భావించే 'ఏఏ' గుర్తును పాటలో తలకిందులుగా చూపించడం. అలా చూపించడంతో అది 'వీవీ'గా కనిపించిందని అభిమానులు ఆరోపిస్తున్నారు. దీనిని సినిమా శీర్షికతో అనుసంధానించినా, అభిమానులు మాత్రం తమ హీరోను ఉద్దేశపూర్వకంగా అవమానించారని భావిస్తున్నారు.నిపాట విడుదలైన వెంటనే అభిమానులు సోషల్ మాధ్యమాల్లో తీవ్ర స్థాయిలో స్పందించారు. ఈ సన్నివేశాన్ని తొలగించాలని కొందరు డిమాండ్ చేస్తే, మరికొందరు చిత్ర బృందం క్షమాపణ చెప్పాలని కోరుతున్నారు. దీంతో ఈ అంశం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.నిఇప్పటివరకు 'విష్ణు విన్యాసం' చిత్ర బృందం ఈ వివాదంపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఇది సరదాగా రూపొందించిన దృశ్యమేనా? లేక నిజంగానే ఎవరినైనా లక్ష్యంగా చేసుకున్నారా? అన్న ప్రశ్నలు ప్రేక్షకుల్లో ఉత్పన్నమవుతున్నాయి. ఈ వివాదంపై మేకర్స్ స్పందన ఎలా ఉండబోతుందన్నదానిపై ఇప్పుడు అందరి దృష్టి నిలిచింది.

## విజయ్ సినిమా డైరెక్షన్ అవకాశాన్ని అనీల్ రావిపూడి అలా మిస్ అయ్యాడా..!







**హైదరాబాద్** టాలీవుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు అనిల్ రావిపూడి ప్రస్తుతం కెరీర్ పీక్‌లో కొనసాగుతున్నారు. 'పటాస్' నుంచి 'మన శంకర వరప్రసాద్ గారు' వరకు వరుస హిట్లతో ప్రేక్షకులను థియేటర్లకు రప్పిస్తున్న ఆయన, తాజాగా చిరంజీవితో కలిసి రూపొందించిన 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా విజయాన్ని కూడా సెలబ్రేట్ చేస్తున్నారు. ఇక సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అనిల్ రావిపూడి చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు సెన్సేషన్‌గా మారాయి. తమిళ స్టార్ హీరో విజయ్ చివరి చిత్రం 'జన నాయగన్'కి డైరెక్షన్ చేసే అవకాశం ఆయనకే వచ్చింది, కానీ కొన్ని కారణాల వల్ల ఆ అవకాశం మిస్ అయ్యిందని అనిల్ వివరించారు.నివిజయ్ గారు స్వయంగా నన్ను సంప్రదించి తన లాస్ట్ సినిమాను డైరెక్ట్ చేయాలని కోరారు. ఇది నాకు చాలా గౌరవంగా అనిపించింది. కానీ ఆ కథను రిమేక్ చేయాలనే ఆలోచనలో ఉండగా, చివరి ఫిల్మ్ కావడం, అభిమానుల భావాలు ఎలా ఉంటాయో అనే భయం వల్ల స్ట్రెయిట్ సినిమా చేయాలని నిర్ణయించుకున్నాను. అయితే కథపై విజయ్‌కు ఉన్న బలమైన నమ్మకం కారణంగా ఆయన ఆ సినిమాను రిమేక్ చేయాలని పట్టుబట్టారు. ఈ చిత్రం ఎప్పుడు విడుదలైనా అన్ని రికార్డులను బద్దలు కొడుతుందన్న నమ్మకం నాకు ఉంది అంటూ అనీల్ స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు విజయ్ అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచుతున్నాయి.నిఇక కోలీవుడ్‌లో 'జన నాయగన్' విడుదలపై సెన్సార్ సమస్యలు కూడా చర్చనీయాంశం అయ్యాయి. రాజకీయ నేపథ్య అంశాల కారణంగా సెన్సార్ బోర్డు కొన్ని సన్నివేశాలకు ఇబ్బందులు కలిగించింది. దీంతో నిర్మాతలు మద్రాస్ హైకోర్టులో పిటిషన్, డివిజనల్ బెంచ్‌లో సవాల్ చేశారు. ఈ ఘటన విజయ్ సినిమా ఇండస్ట్రీలోనే కాకుండా, రాజకీయంగానూ చర్చనీయాంశంగా మారింది. 'జన నాయగన్' సినిమా విడుదల తేదీ ఇంకా ఖరారు కాలేదు కానీ విజయ్ కెరీర్ ముగింపు చిత్రం కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి.

## కివీస్‌తో సిరీస్‌కు సుందర్ దూరం..!




**వడోదర** న్యూజిలాండ్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో భారత జట్టుకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ గాయం కారణంగా మిగిలిన రెండు వన్డే మ్యాచ్‌లకు దూరమయ్యాడు. అతని స్థానంలో యువ ఆటగాడు ఆయుష్ బదోనిని జట్టులోకి ఎంపిక చేసినట్లు క్రికెట్ నియంత్రణ మండలి వెల్లడించింది. జాతీయ జట్టుకు బదోనికి ఇది తొలి పిలుపు కావడం విశేషం.నివడోదర వేదికగా జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో బౌలింగ్ చేస్తున్న సమయంలో సుందర్ ఎడమ పక్కటెముకల కింద నొప్పితో ఇబ్బంది పడినట్లు అధికారులు తెలిపారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించగా గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించినట్లు వెల్లడించారు. సుందర్ పరిస్థితిని నిరంతరం గమనిస్తూ అవసరమైన చికిత్స అందిస్తామని తెలిపారు.నిసుందర్ స్థానంలో ఎంపికైన 26 ఏళ్ల ఆయుష్ బదోని బుధవారం రాజ్‌కోట్‌లో జరగనున్న రెండో వన్డేకు ముందు జట్టుతో చేరనున్నాడు. ఇప్పటివరకు అతడు 27 లిస్ట్ ఏ మ్యాచ్‌ల్లో 693 పరుగులు చేసి, 18 వికెట్లు పడగొట్టడం ద్వారా తన ప్రతిభను నిరూపించుకున్నాడు. దేశవాళీ క్రికెట్‌లో నిలకడైన ప్రదర్శనతో సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించిన బదోనికి ఇప్పుడు అంతర్జాతీయ అరంగేట్రానికి అవకాశం లభించింది.నిఈ సిరీస్‌లో భారత జట్టుకు గాయాల రూపంలో ఇది మరో పెద్ద సమస్యగా మారింది. ఇప్పటికే వికెట్ కీపర్ రిషబ్ పంత్ గాయంతో సిరీస్‌కు దూరం కాగా, అతని స్థానంలో ధ్రువ్ జురెల్‌కు అవకాశం ఇచ్చారు. మరోవైపు తిలక్ వర్మ కూడా గాయం కారణంగా రాబోయే టీ20 సిరీస్‌లోని తొలి మూడు మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడని తేలింది. స్వదేశంలో జరగనున్న టీ20 ప్రపంచకప్ సమీపిస్తున్న వేళ కీలక ఆటగాళ్లు వరుసగా గాయపడటం జట్టు యాజమాన్యాన్ని తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది.

## ఆకాశమే హద్దుగా హిట్ మ్యాన్ విధ్వంసం..!



**వడోదర** వడోదరలోని బీసీఏ స్టేడియంలో న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డే మ్యాచ్ భారత క్రికెట్ అభిమానులకు చిరస్మరణీయంగా మారింది. ఈ మ్యాచ్‌లో హిట్ మ్యాన్ రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలోనే ఎవరికీ సాధ్యం కాని అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. కివీస్ బౌలర్ వేసిన బంతిని స్టాండ్స్‌లోకి తరలిస్తూ తన 650వ అంతర్జాతీయ సిక్సర్‌ను బాది ప్రపంచంలోనే ఈ మార్క్‌ను అందుకున్న తొలి బ్యాటర్‌గా రోహిత్ చరిత్ర సృష్టించారు.నిఇప్పటికే అత్యధిక సిక్సర్ల రికార్డు తన పేరిట ఉన్న రోహిత్ శర్మ, ఇప్పుడు ఆ సంఖ్యను 650కి చేర్చి తన ఆధిపత్యాన్ని మరింత బలపరిచారు. ఈ మ్యాచ్‌లో మరో కీలక ఘనత కూడా ఆయన ఖాతాలో చేరింది. వన్డే క్రికెట్‌లో ఓపెనర్‌గా అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా వెస్టిండీస్ దిగ్గజం క్రిస్ గేల్ రికార్డును రోహిత్ అధిగమించారు. గేల్ ఖాతాలో ఉన్న 328 సిక్సర్లను దాటుతూ, రోహిత్ ఓపెనర్‌గా 329 సిక్సర్లతో కొత్త చరిత్ర లిఖించారు. ముఖ్యంగా కేవలం 191 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఘనత సాధించడం విశేషం కాగా, గేల్‌కు ఇదే రికార్డు కోసం 284 ఇన్నింగ్స్‌లు పట్టింది.నిరోహిత్ శర్మ అంతర్జాతీయ కెరీర్‌లో మూడు ఫార్మాట్లు కలిపి ఇప్పటివరకు 650 సిక్సర్లు బాదారు. వీటిలో వన్డేల్లో 357 సిక్సర్లు, టీ20ల్లో 205 సిక్సర్లు, టెస్టుల్లో 88 సిక్సర్లు ఉన్నాయి. ఈ జాబితాలో రెండో స్థానంలో క్రిస్ గేల్ 553 సిక్సర్లతో ఉండగా, మూడో స్థానంలో పాకిస్థాన్‌కు చెందిన షాహిద్ అఫ్రిది 476 సిక్సర్లతో ఉన్నారు. ప్రస్తుతం యాక్టివ్ క్రికెటర్లలో రోహిత్ రికార్డులకు దరిదాపుల్లో కూడా ఎవరూ లేకపోవడం ఆయన స్థాయి ఏంటో చెబుతోంది.నిసుమారు 16 సంవత్సరాల తర్వాత వడోదర వేదికగా జరిగిన పురుషుల అంతర్జాతీయ మ్యాచ్‌లో ఈ రికార్డు నమోదవడంతో స్టేడియం హోరెత్తిపోయింది. రోహిత్ ఈ మ్యాచ్‌లో 29 బంతుల్లో 26 పరుగులు మాత్రమే చేసి అవుట్ అయినప్పటికీ, ఆ చిన్న ఇన్నింగ్స్‌తోనే ప్రపంచ క్రికెట్ చరిత్రలో తన పేరును శాశ్వతంగా లిఖించుకున్నారు. హిట్ మ్యాన్ బ్యాటింగ్‌తో మరోసారి భారత అభిమానులకు గర్వకారణంగా నిలిచారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

# పట్టణ అధ్యక్షుడుగా అవకాశం ఇవ్వండి..



**జమ్మికుంట, జనవరి 12( మన వార్త ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎం డి సలీం టిపిసిసి సమన్వయకర్త గౌస్ పాషా కి దరఖాస్తు చేశారు. గత 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ నన్ను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగా అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు అంజన్ కుమార్ యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు తాజ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ యువజన దినోత్సవం వేడుకలు



**జమ్మికుంట, జనవరి 12( మన వార్త ప్రతినిధి ):** జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ స్వామి వివేకానంద ను అందరూ విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని జీవితంలో విజయం సాధించాలి అని మరియు శుక్రవారం రోజు ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల కరీంనగర్ వారు నిర్వహించిన నేషనల్ లెవెల్ యూత్ ఫెస్ట్ లో వివిధ విభాగాలలో బహుమతులు పొందిన విద్యార్థులు జి రుచిత బీకాం థర్డ్ ఇయర్, ఏ రవళి, నాగమణి, హాసిని మరియు పద్మావతి బీఎస్సీ ఎంపీసీఎస్ సెకండియర్, మరియు బెస్ట్ క్యాంపస్ అంబాసిడర్ గా నిలిచిన సమీరా బికాం సెకండ్ విద్యార్థి నులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దబ్బేట విజయ రవీందర్, డైరెక్టర్లు ప్రభాకర్, శ్రీనివాస్, విజేందర్రెడ్డి, చిరంజీవి, శివ, కళాశాల ప్రిన్సిపల్ వి. వంశీకృష్ణ అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కురుమ సర్పంచ్ ఉపసర్పంచ్ లను సన్మానించిన మాజీ గవర్నర్ దత్తాత్రేయ



**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాన్కర్ చారి, జనవరి 12, మనవార్త.** కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు కుండే వెంకటేష్ కురుమ గౌరవ అధ్యక్షులు గొరిగే నర్సింహా కురుమ ఆధ్వర్యంలో సర్పంచ్, ఉపసర్పంచ్ లను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కురుమ, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, పెద్దపల్లి మాజీ ఎంపీ వెంకటేష్ హాజరయ్యారు. మాజీ జడ్పీ చైర్మన్ గద్వాల సరిత కురుమ, తుల ఉమ కురుమ, మాజీ కార్పొరేటర్ కొడే పోచయ్య కురుమ, న్యాయ సలహాదారులు నోముల ప్రసన్న కుమార్ కురుమ, బీజేపీ రాష్ట్ర నాయకులు బెజడి బీరప్ప కురుమ, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ కురుమ, కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర నాయకులు వివిధ జిల్లా నాయకులతో పాటు సుమారు 200 మంది సర్పంచ్ లు 50 మంది ఉపసర్పంచ్ లు పాల్గొన్నారు. వారందరికీ శాలువాతో సన్మానించి మెమెంటో అందించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ... కురుమ రాజకీయంగా చాలా ముందుకు వస్తున్నారు చదువులో కూడా ముందుండాలి అని కురుమ సమాజానికి తన సహాయ సహకారాలు అందిస్తాను అని తెలిపారు. కురుమ యువ చైతన్య సమితి నూతన క్యాలండర్ ను ఆవిష్కరించారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**కరీంనగర్,జనవరి12( మన వార్త ప్రతినిధి):** స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జ్యోతినగర్ లోని వివేకానంద విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , యువజన సంఘం అధ్యక్షులు మాదాసు సంజీవ్ , అసెంబ్లీ కన్వీనర్ పెంట శ్రీనివాస్ తో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం దొగ్గలి శ్రీధర్ మాట్లాడుతూ భారతీయ ఆధ్యాత్మిక విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పిన గురువు తన ఉపన్యాసంతో జగతిని జాగృతం చేసిన మహా మేధావి భారతదేశ ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి , లేవండి మేల్కొనండి గమ్యం చేరేవరకు విస్తమించకండి అని యువతను మేల్కొల్పిన మహా వ్యక్తి అందుకే ఆయన జయంతి రోజున జాతీయ యువజన దినోత్సవం జరుపుకుంటున్నామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## మహనీయుల స్ఫూర్తితో యువత సమాజ ప్రగతికి కృషి చేయాలి

**నిజామాబాద్ జిల్లా సిరికొండ ని( మన వార్త) జనవరి 12** యువతకు మార్గదర్శకులు స్వామి వివేకానంద, అలిశెట్టి ప్రభాకర్నినినినిభారతదేశంలో నిరాశ, నిస్పృహలు అలుముకున్న కాలంలో దేశానికి స్ఫూర్తినిచ్చిన మహనీయుడు స్వామి వివేకానంద, శ్రమ జీవుల బ్రతుకులను సిరాలో నింపి అక్షరాలతో అగ్గి పుట్టించి, కలంతో కవాతు చేసిన అక్షర సూర్యుడు అలిశెట్టి ప్రభాకర్ లు యువతకు మార్గదర్శకులని, మహనీయుల స్ఫూర్తితో యువత సమాజ ప్రగతికి కృషి చేయాలని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు. భారత దేశ ఔన్నత్యాన్ని, మేధసంపత్తిని, ప్రతిష్టను విశ్వవ్యాపితం చేసిన చైతన్యమూర్తి స్వామి వివేకానంద జయంతి, తెలంగాణ సాహితీ వనంలో పూసిన ఎర్రమందారం, ప్రజాకవి అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతిలు మరియు జాతీయ యువజన దినోత్సవాలను పురస్కరించుకొని నేడు సత్యశోధక్ పాఠశాలలో స్వామి వివేకానంద,అలిశెట్టి ప్రభాకర్ ల చిత్ర పటాలకు ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించడమైనది. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ వేదాంతాన్ని ప్రపంచానికి పరిచయం చేసి, కుల, మత, జాతి, లింగ భేదాలు లేకుండా అందరినీ ప్రేమించాలని, దేశభక్తి, ఆత్మవిశ్వాసం, సేవ, ధైర్యం వంటి విలువలు కల్గిన బోధనలు, అలసిపోకు, లేవండి, లక్ష్యం చేరే వరకు ఆపకండి“ వంటి స్ఫూర్తిదాయకమైన సూక్తులతో భారతదేశ యువతకు ఆదర్శంగా నిలిచిన మహనీయుడు స్వామి వివేకానంద అని, అక్షరం మండుతున్న అగ్నికణంల, కవిత్వం ఓ పాశుపతాస్త్రంగా, సామాన్యుని కష్టాలే కవితా వస్తువులుగా, కష్టజీవి కన్నీళ్లే ఆ పెన్నుకు ఇంకు చుక్కలుగా రక్తం ఉడికించే మాటలతో మర ఫిరంగుల్లాంటి కవితలు రాస్తూ, అన్యాయాలను ఎదిరిస్తూ, రాజకీయ వ్యంగ్యంలో రాటుదేలిన కలం వీరుడు అలిశెట్టి ప్రభాకర్ అని కొనియాడారు. యువతకు స్ఫూర్తి ప్రదాతలైన స్వామి వివేకానంద, అలిశెట్టి ప్రభాకర్ ల జీవితాలు, రచనలు, ఆదర్శాలు యువతకు మార్గదర్శకంగా నిలవాలనినిమహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత శిఖరాలకు ఎదగాలని, దేశ పురోగతికి, యువశక్తియే ప్రధానమని యువత సామాజిక అవగాహనతో నిరంతరం విజ్ఞానాన్ని, నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రెస్ మీడియా డైలీ ఇంగ్లీష్ పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఇంచార్జ్ కలెక్టర్ గరీమ అగ్రవాల్..



**వేములవాడ జనవరి 12 (మన వార్త)** “ప్రెస్ మీడియా“ డైలీ ఇంగ్లీష్ పత్రిక ఆధ్వర్యంలో ముద్రించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరీమ అగ్రవాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ని“ప్రెస్ మీడియా, భారత్ సమాచార్ డైలీ ఇంగ్లీష్ పత్రిక కరీంనగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో సయ్యద్ అలీ ఆధ్వర్యంలో సోమవారం ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్ ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎప్పటి వార్తలు అప్పుడే పాఠకులకు చదివేల డైనమిక్ ఎడిషన్లు అందులోకి తెచ్చి నూతన ఒరవడికి శ్రీకారం చుడుతుందని కొనియాడారు, రానున్న రోజులలో పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా “ప్రెస్ మీడియా“, భారత్ సమాచారర్ డైలీ ఇంగ్లీష్ పత్రిక యాజమాన్యానికి, పాత్రికేయులకు కలెక్టర్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు నాగరాజు, కముటాల విజయ్ పాల్గొన్నారు.

# అవగాహన అప్రమత్తతే : ఇంటి భద్రతకు సమాజ రక్షణకు నాంది



**సిద్దిపేట జిల్లా, జనవరి 12, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్ రష్మీ పెరుమాళ్, ఐపిఎస్ ఆదేశాల మేరకు, పోలీస్ కళాబృందం ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సాపూర్ గ్రామంలో రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, డ్రగ్స్ దుష్ప్రభావాలు, పోక్సో చట్టం, సీసీ కెమెరాల ప్రాధాన్యం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించింది. కళాబృందం సభ్యులు డయల్ 100 సేవల వినియోగం, బ్లూ కోల్ట్స్ స్పందన, హెల్మెట్ వినియోగం, మైనర్ రైడింగ్ ప్రమాదాలు, సైబర్ మోసాలకు గురైతే 1930 కాల్ చేయాల్సిన అవసరం వంటి విషయాలు వివరించారు. బ్యాంకులు ఎప్పుడూ ఓటీపీ అడగవని ప్రజలకు స్పష్టం చేశారు. నిడ్రగ్స్ బారిన పడకుండా యువత జాగ్రత్తగా ఉండాలని, ఎక్కడైనా డ్రగ్స్ సరఫరా గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామ భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎస్ ఐ రఘుపతి , పోలీస్ స్టేషన్ సిబ్బంది, కనువిప్పు కార్యక్రమం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పసిడి ప్రియుల కొంపలు ముంచిన ట్రంప్..!



**అమెరికా** అమెరికా న్యాయ శాఖ ఫెడరల్ రిజర్వ్‌పై క్రిమినల్ నేరారోపణలతో బెదిరింపులకు దిగడం, అదే సమయంలో ఇరాన్‌లో తీవ్రతరం అవుతున్న నిరసనలు ప్రపంచ మార్కెట్లలో ఒక్కసారిగా భౌగోళిక రాజకీయ ఆందోళనలను పెంచాయి. ఈ పరిణామాల ప్రభావంతో అంతర్జాతీయంగా బంగారం ధరలు చరిత్రలో ఎన్నడూ లేని స్థాయికి చేరాయి. సురక్షిత పెట్టుబడిగా భావించే పసిడిపై పెట్టుబడిదారుల డిమాండ్ ఒక్కసారిగా పెరగడంతో బులియన్ మార్కెట్ వేడెక్కింది. నిఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ జూన్ నెలలో ప్రధాన కార్యాలయ పునరుద్ధరణ వ్యయాలపై కాంగ్రెస్ ముందు ఇచ్చిన వాంగ్మూలానికి సంబంధించి గ్రాండ్ జ్యూరీ సమన్లు అందాయని తాజాగా వెల్లడించారు. ఈ పరిణామం అధ్యక్షుడు ట్రంప్ మరియు పావెల్ మధ్య ఇప్పటికే ఉన్న ఉద్రిక్తతను మరింత పెంచింది. కేంద్ర బ్యాంకు స్వతంత్రతపై రాజకీయ జోక్యం పెరుగుతోందన్న భయం మార్కెట్లలో కొత్త ఆందోళనలకు దారి తీసింది. ఈ నేపథ్యంలో బంగారం ధరలు ఒక్కసారిగా దూసుకెళ్లి ఔన్సుకు 4600 డాలర్ల స్థాయిని తాకాయి. నిఇదే సమయంలో ఇరాన్‌లో చెలరేగిన తీవ్ర నిరసనలు బంగారం ధరల పెరుగుదలకు మరో ప్రధాన కారణంగా మారాయి. అక్కడి పాలన కూలిపోయే అవకాశాలపై చర్చలు పెరగడంతో మధ్యప్రాచ్య ప్రాంతం మరింత అస్థిరంగా మారింది. దీని ప్రభావం చమురు మార్కెట్లతో పాటు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా పడే పరిస్థితి ఏర్పడింది. నిఈ పరిణామాల మధ్య వెనిజులా నాయకుడిపై జరిగిన చర్యల తర్వాత గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకుంటామంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు, నాటో కూటమి ప్రాధాన్యతపై ప్రశ్నలు, ఇరాన్‌పై అవసరమైతే చర్యలు తీసుకునే జాబితాను సిద్ధం చేస్తున్నామన్న ప్రకటనలు మార్కెట్లలో అనిశ్చితిని మరింత పెంచాయి. నినిపుణుల అభిప్రాయం ప్రకారం భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, వడ్డీ రేట్లపై అనిశ్చితి, అమెరికా డాలర్‌పై నమ్మకం తగ్గడం వంటి అంశాలు అన్నీ కలసి బంగారం ధరలను మరింత పైకి నెట్టుతున్నాయి. గత ఏడాది కాలంగా బంగారానికి మద్దతుగా ఉన్న ప్రతికూల పరిస్థితులన్నీ ఇప్పుడు ఒకేసారి బయటపడటంతో పసిడి ప్రియులకు ఇది గట్టి షాక్‌గా మారింది.